నల్లగొండ ప్రభాతవార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 30, జనవరి 2024 | 16 పేజీలు



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



16లో...

# ఘోర రోడ్డు ప్రమాదం



- ఒకే కుటంబానికి చెందిన ఆరుగురు మృతి
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు
- దైవదర్శనానికి వెళ్ళి వస్తుండగ ఘటన
- శోకసంద్రమైన నందిపాడ్ గ్రామం

మిర్యాలగూడ / వలిగొండ ప్రభాతవార్త: మరో ఐదు నిమిషాలు అయితే..ఇంటికి చేరుకొనున్న ఆ కుటుంబాన్ని..విధి వెంటాడింది...రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు రెండు కుటుంబాలను విషాదాన్ని నింపింది...దైవదర్శనం చేసుకొని.. తమ కష్టాలను తీర్చమంటూ దేవుని వేడుకొని వచ్చిన వారిని దైవం కాపాడలేదు..సరికదా..తిరిగిరాని లోకాలకు తరలించుకుపోయింది. మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానసకాలనీ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందిన ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో వారి స్వగ్రామంలో తీవ్ర విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

2లో..

# అభివృద్ధి పనుల వివరాలు నమోదు

- ఈ నెల 31 నాటికి నమోదు పూర్తికి చర్యలు
- జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 16న ఆమోదం
- జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న నమోదు



ప్రభాతవార్త, సూర్యాపేట : గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేశారు. గ్రామాల్లో ఏ ఏ పనులు చేపట్టాలో ముందుగానే నిర్ణయించి సదరు పనులను గుర్తించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేసేందుకు అభివృద్ధి ప్రణాళికలను గ్రామ స్థాయిలో నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నెల రెండవ వారంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను తయారు చేశారు. వారికి కావాల్సిన పనులకు సంబంధించి ఆమోదం తెలుపుకునేలా కార్యాచరణ రూపొందించారు. ప్రస్తుతం గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు దృష్టిసారించింది.

2 లో..

# గూడూరు సభలో రసాభస



మంత్రి కోమటిరెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిల మధ్య తీవ్ర వాగ్వివాదం

బీబీనగర్, జనవరి 29 ప్రభాతవార్త : రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

2లో...

# ఘోర రోడ్డు ప్రమాదం



మృతులు మహేష్, జ్యోతి, చిన్నారి ఇషికా (ఫైల్‌ఫోటో)



మృతుడు బొమ్మ మచ్చేందర్ భార్య మాధవిల (ఫైల్‌ఫోటో)

మొదటి పేజీ తరువాయి

పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని 11వ వార్డు నందిపాడ్‌కు చెందిన చెరుపల్లి మహేష్(35), భార్య జ్యోతి(30), కుమార్తె చెరుపల్లి ఇషిక(8), వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తోడల్లుడు బొమ్మ మచ్చేందర్(38), భార్య బొమ్మ మాధవి(30), కుమారుడు లియాన్స్(2)లు జనవరి 26న కారులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సమీపంలోని మోపిదేవి, నర్సారావుపేట సమీపంలోని కోటప్పకొండ తదితర దేవాలయాల్లో దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో మరో ఐదు నిమిషాలు ఇంటికి చేరుకుంటారనగా మిర్యాలగూడలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై కృష్ణమానసకాలనీ సమీపంలో కారు వేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు మరో వైపు పల్టీకొట్టి పడిపోవడంతో అదే సమయంలో గుంటూరు వైపు వేగంగా వెళ్తున్న లారీ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలైన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. గాయాలతో ఉన్న మాధవిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతుల్లో మహేష్ ఫోటోగ్రాఫర్‌గా హైద్రాబాద్‌లో జీవనం కొనసాగిస్తుండగా మచ్చేందర్ కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐ నర్సింహ్మారావులు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతులను ఏరియా అసుపత్రకి తరలించారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీని సిసిపుటేజిల ఆధారంగా అంధ్రప్రదేశ్‌లోని అద్దంకిలో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

### రోధనలతో మిన్నంటిన ఏరియా అసుపత్రి:

రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురు ఒకే ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో ఏరియా అసుపత్రికి చేరుకొని మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. బంధువుల ఆర్తనాధాలతో ఏరియా అసుపత్రి శోకసంద్రమైంది.

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరామర్శ:

రోడ్డు ప్రమాదంపై సమాచారం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) హుటాహుటినా ఏరియా అసుపత్రికి చేరుకొని మృతదేహలను పరిశీలించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకే రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాలు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మృతుల్లో చిన్నారులు ఉండడం తనను కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన సహయ సహకారాలు అందిస్తామన్నారు. ఏరియా అసుపత్రి వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం వెంటనే నిర్వహించేలా కోరారు. అదే విధంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బిఆర్ఎస్ ఇంచార్జి గోవింద్‌రెడ్డి, గొంగడి సైదిరెడ్డి, పాలవరపు సత్యనారాయణ, పుట్టల రవి, బంటు నాగయ్య, వంశీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, కందుల నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, ధైద సురేష్, ధైద రవి, కుక్కల సురేష్ పరామర్శించి మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలిపారు.



జ్యోతి మృతదేహం



చిన్నారులు ఇషికా, లియాన్స్‌ల మృతదేహాలు



మహేష్ మృతదేహం



మచ్చేందర్ మృతదేహం



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



రోధిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

## మృతుల కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**నివాళులు అర్పించి రూ.50వేల సహాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం**

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మృతుల భౌతికకాయాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించి తన సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.50వేల ఆర్ధిక సహాయం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పనుల వివరాలు నమోదు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాలు, 1740 గ్రామపంచాయితీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, 475 గ్రామపంచాయితీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు, 844 గ్రామపంచాయితీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు, 421 గ్రామపంచాయితీలు ఉన్నాయి. అభివృద్ధి పనుల వివరాలను గత వారం రోజులుగా ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టర్‌లో నమోదు చేస్తున్నారు. ఈ నెల 31లోపు పనుల వివరాలన్నీ నమోదు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే 15వ ఆర్ధిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు, కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేశారు. గ్రామ సభల్లో ఏ ఏ పనులు చేపట్టాలో అధికారులు ముందస్తుగా తెలియజేశారు. ఆయా కలెక్టర్ కార్యాలయాల్లో కలెక్టర్లు కూడా అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే విషయమై సలహాలు, సూచనలిచ్చారు. గ్రామాభివృద్ధి పనులను అంచెలంచెలుగా ప్రతిపాదించాల్సి ఉంటుంది. గ్రామ, మండల స్థాయిల్లో ప్రతిపాదించిన అనంతరం జిల్లా స్థాయిలో పనులను ప్రతిపాదించి ఆమోదించాలి. సదరు పనులను ఈ నెల 31లోపు ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టర్‌లో నమోదు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. బ్లాక్, పంచాయితీ అభివృద్ధి ప్రణాళికకు ఎంపిడివో నోడల్ అధికారిగా ఉన్నారు. మండల స్థాయిలో వీరు అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తారు. అన్ని మండలాల్లో ఫిబ్రవరి 7 లోపు సర్వసభ్య సమావేశాలు నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను ఆమోదించుకుని ఫిబ్రవరి 10వ తేదీ నాటికి గ్రామ్ స్వరాజ్ పోర్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లా అభివృద్ధి ప్రణాళికకు జడ్పీ సీఈవో నోడల్ అధికారిగా ఉంటారు. ఆయన ఆధ్వర్యంలో ప్రణాళికలను సిద్ధం చేస్తారు. ఫిబ్రవరి 16లోపు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలు నిర్వహించి ప్రణాళికలో పేర్కొన్న పనులను ఆమోదించాల్సి ఉంటుంది. సదరు పనులను ఫిబ్రవరి 20 నాటికి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. నర్సరీల్లో మొక్కల సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, పారిశుద్య కార్మికుల వేతనాలు, విద్యుత్ బిల్లులు, నీటి సంరక్షణ, గుంతలు పూడ్చడం, మట్టి రోడ్ల నిర్మాణం, తదితర పనులకు సంబంధించి నివేదిక తయారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. అంతే కాకుండా మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు సామాజిక భద్రత, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అభివృద్ధి ప్రణాళికల్లో పేర్కొన్న పనులను పోర్టర్‌లో నమోదు చేసి మండల, గ్రామ, జిల్లా స్థాయిల్లో ఆమోదం తెలపగానే పనులు ప్రారంభించనున్నారు.

## గ్రామాల అభివృద్ధికి పూర్తి కృషి చేస్తాం - ఎమ్మెల్యే వేముల

**సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన**



**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి కృషి చేస్తున్నారని ఆయనకు మనమందరం సహకరించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన నిర్వహించి సిసి రోడ్డు పనులకు శ ంకుస్థాపనలు చేశారు. చిప్పలపల్లి, మాంద్ర, తొండల్‌వాయి గ్రామాలలో రూ.5 లక్షల చొప్పున, అక్కెనపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, కన్నెబోయిన వెంకటాద్రి, పాల్గొన్నారు.



# గూడూరు సబలో రసాభస

మొదటి పేజీ తరువాయి

మంత్రి కోమటిరెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిల మధ్య తీవ్ర వాగ్వివాదం నెలకొంది. ఇది కాస్తా ఇరు పార్టీల మధ్య రసాబసాగా మారి చివరకు జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిని వేధిక నుంచి పంపించిన సంఘటన పెను తుఫానుగా మారింది. సభా కార్యక్రమంలో భాగంగా జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి మాట్లాడుతూ రైతు బంధు విషయంలో మంత్రి వ్యాఖ్యలు సరికాదన్నట్లు తన ప్రసంగాన్ని కొనసాగిస్తుండగా, కాంగ్రెస్ కార్యకర్తలు ఒక్క సారిగా లేచి జిల్లా పరిషత్ చైర్మన్‌తో వాగ్వివాదంకు దిగారు. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సందీప్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే నిధులు మంజూరు చేసినా వాటిని ప్రారంభించడం తప్పా కొత్తగా చేసింది ఏమి లేదని తన ప్రసంగాన్ని కొత్తగా చేసింది ఏమి లేదని తన ప్రసంగాన్ని కొనసాగిస్తున్న సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వైకు తీసుకుని మాట్లాడుతూ మాధవరెడ్డి ఒక మహానాయకుడని, ఆయన పేరు చెప్పుకుని జెడ్పీ చైర్మన్ అయ్యాడని, ఒక బచ్చా గాడని, వార్డు సభ్యునిగా గెలిచే స్థాయిలో కూడా ఆయన లేదని తీవ్ర విమర్ధశలు చేస్తూ మాట్లాడారు. దీంతో సభా వేధికపై ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో వేధికపై నుంచి జెడ్పీ చైర్మన్‌ను కిందకు పంపించారు. ఈ సంఘటనపై ఇరు పార్టీ వర్గాల్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ సంఘటన పెను దుమారంగా మారింది

# తెలంగాణ బాలబాలికల కబడ్డీ జట్లకు కెప్టెన్లుగా నల్లగొండ జిల్లా వాసులు

హాలియా, ప్రభాతవార్త జనవరి 29:

ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు మేడ్జల్ జిల్లా బాచుపల్లిలో జరిగే 49వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టుకు నల్లగొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామాఇకి చెందిన ఎస్.కె. అయేషా, మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మణ్ కెప్టెన్లుగా వ్యవహారించనున్నట్లు నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ , రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కర్తయ్య సోమవారం తెలిపారు. స్థానికంగా అయన మాట్లాడుతూ ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన ఎస్.కె. అయేషా అండర్-14, అండర్-17, అండర్-19 సబ్ జూనియర్, సీనియర్ కబడ్డీ జాతీయ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు పొందినట్లు అయన తెలిపారు. అదే విధంగా నిరుపేద కుటుంబంలో పుట్టిన అలగడప గ్రామానికి చెందిన ఎన్.లక్ష్మణ్ కబడ్డీ క్రీడపై అసక్తితో గత నాలుగు సంవత్సరాల నుంచి సాయి స్పోర్ట్స్ హాస్టల్ హైదరాబాద్‌లో శిక్షణ పొందుతూ సబ్ జూనియర్, సీనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పలు సార్లు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారుడిగా అవార్డులు పొందినట్లు తెలిపారు. ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన ఎన్.కిరీర్తి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్ విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు





ఎంపికైనటునఅయన పేర్కొన్నారు. జాతీయ స్థాయి జూనియర్ బాల బాలికల తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్లకు కెప్టెనలగా ఎంపికైన ఎస్.కె. అయేషా, ఎన్.లక్ష్మణ్‌ను రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, జగదీశ్వర్ యాదవ్, నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, గొట్టిపాటి కర్తయ్య,కార్యవర్గ సభ్యులు అభినందించారు.

# బిజెపిని ఓగింపడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త



రాన్నున సాదారణ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడమే లక్ష్యం గా ప్రతి దేశభక్తుడు ముందుకు సాగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపు నిచ్చారు. సోమవారం సిపిఎం మున్సి పల్ శాఖా సమావేశం ఎండి.పాషా, దండ అరుణ్‌కుమార్‌ల అధ్యక్షతన స్థానిక పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్ల గడుస్తున్నా రాజ్యాంగ విలువలను ప్రజల యోగక్షేమాలను విస్మరించిందన్నారు. మతోన్మాద విధానాలను ప్రజలకు అంటగట్టి రాజకీయం చేయాలని చూస్తు_ందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో అనేక రకాల సమస్యలు నెలకొన్నాయని, ప్రధానంగా నీటిసమస్య నెలకొంద న్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్వహించాలన్నారు. ఈ సమవేశం లో సిపిఎం జిల్లా నాయ కులు దోనూరి నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహా, అవ్వారు రామేశ్వరీ, గద్దం వెంటకేశం, ఈర్లపల్లి ముత్యాలు, గుర్రం నర్సింహా, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, ఎర్ర ఊషయ్య, చేకూరి ఈదయ్య, స్వామి, రమేష్, గోశిక స్వామి, జంగమ్మ, యాదమ్మ, మల్లేశం, ప్రకాష్, గణేష్ తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి సర్పంచుల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం ఆద్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ తాము సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసి అప్పులోకి వెళ్లామన్నారు. చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించి తమను ఆదు కోవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమ సమస్యలపై, ఆర్థిక పరిస్థితులపై సభల్లో సంపూర్ణ అవగాహనతో మాట్లాడారని, సిఎంగా ఉన్నందున తమ సమస్యలను వెంటనే



పరిష్కరించాలని కోరారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య, బూర్గు చంద్రకళ కృష్ణారెడ్డి, బాతరాజు సత్యం, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, యాదగిరిలతో పాటు నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు చెందిన పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో బంగారు పథకంను సాధించిన సిద్దార్ధ

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త



ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన తైకా ్వండో జాతీయ స్థాయి పోటీల్లో చౌటుప్పల్‌కు చెందిన ట్రినిటీ పాఠశాలకు చెందిన బి.సిద్దార్ధ ఉత్తమ ప్రతిభ కనపర్చి గోల్డ్ మెడల్ సాధించాడని పాఠశాల ప్రిన్సిపల్ వి.మంజుల, డైరెక్టర్ కెవిబి.కృష్ణారావులు తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాల ఆవరణలో సిద్దార్ధను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి తైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ ఎన్.శివసాయి, బి.హేమంత్ తదితరులున్నారు.

# చెకుముఖి టాలెంట్ టెస్టులో అదర్శ విద్యార్థుల ప్రతిభ

**నిడమనూరు, జనవరి 29, ప్రభాతవార్త:** చెకుముఖి టాలెంట్ టెస్టులో అదర్శ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత అన్నారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని అదర్శ పాఠశాల విద్యార్థులు పెందోటి భావన ( పదో తరగతి), దండుగుల వర్ష (9వ తరగతి), కోడి వెంకట్ (8వ తరగతి) విద్యార్థులు చెకుముఖి టాలెంట్ టెస్టులో మండల స్థాయి మొదటి స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరు త్వరలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్టుకి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంజిత, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనునాయక్, ఇతర అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.



# ఆరెగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని ఆరెగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన కొనాల కృష్ణ, వంగూరి శ్రీశైలం యాదవ్, బుచ్చాల రామకృష్ణాగౌడ్, కొనాల శివకుమార్ తదితరులు సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు విన్న వించారు. గ్రామానికి కావాల్సిన మౌళిక సదుపాయాలు అన్ని ఆరెగూడెం లో ఉన్నాయని, అన్ని వర్గాల ప్రజలు, ప్రభుత్వ భూములు, గ్రామాభివృద్ధికి సహకరించే దాతలు తదితరాలు అన్ని ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పరిగణలోకి తీసుకుని తమ గ్రామాన్ని ప్రత్యేక గ్రామంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరిస్తాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించేంతుకు చిత్తశుద్దితో కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 17వ వార్డులోని రత్నానగర్‌లో నెలకొన్న తీవ్రమైన నీటి కొరతను అదిగమించేందుకు స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోరుబావిని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కాలనీ వాసులు నీటి సమస్యను ఎదుర్కొవద్దన్న లక్ష్యంతో కౌన్సిలర్ ముందుకు వచ్చిన బోరు వేయించడం పట్ల కాలనీ వాసుల పక్షాన లక్ష్మణ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరహాలో ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు వచ్చి నీటి సమస్యతో పాటు మౌళిక సదుపాలయాల కల్పన కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, బండమీది మల్లేశం, వార్డు అధికారులు, కాలనీ వాసులు తదితరులున్నారు.

# నేడు కోవిడ్ మాట్రిస్ డే

## ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి

నల్లగొండ అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:

కోవిడ్ సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రాణాలు కోల్పో యిన డాక్టర్లకు సంతాప దినంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనవరి 30న కోవిడ్ మాట్రిస్ డేగా ప్రకటించిందని ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనితా రాణి సోమవారం తెలిపారు. దేశంలో కోవిడ్ సమయంలో ప్రజలకు సేవలు అందించి ప్రాణత్యాగం చేసి ప్రాణాలు అర్పించిన వైద్యులకు నీలగిరి ఐఎంఏ సంతాపం తెలుపుతుందని అన్నారు.



ఈ సందర్భంగా జిల్లాలో వృత్తిలో మృతి చెందిన డాక్టర్లకు నీలగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో సంతాపం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పేర్కొన్నారు.

# పోరాటాల ద్వారానే పట్టాలు సాధ్యం

మునగాల, జనవరి 29 (ప్రభాతవార్త)

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన ప్రతి ఒక్కరికి పట్టా హక్కులు రావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 60 సంవత్సరాల పూర్వం నాటి ప్రభుత్వం నాటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చారని, గడిచిన 50 ఏళ్ల కాలంలో ఇంటి స్థలాలు లేక పేదలందరూ ఒక్క ఇంటిలో నాలుగు కుటుంబాలు జీవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో 491 సర్వే నెంబర్‌లో, అదే విధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో పేదలందరూ గుడిసెలు వేయడం జరిగిందన్నారు. గుడిసెలు వేసిన ప్రతి పేదవాడికి పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో ధనవంతులు ఆక్రమించుకున్న భూములన్నీ బయటకు తీయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు కొందరు పెద్దలు ఆక్రమిస్తే అధికార యంత్రాంగం వారికి సపోర్టు చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా



కలెక్టర్ జోక్యం చేసుకుని పేదల కోసం కేటాయించిన భూమిలో పట్టా హక్కులు కల్పించి ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, గద్దం వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరి వేలాద్రి, గట్టు శ్రీను, సాలె రవి, గోవింద లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సిపిఎం కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.

# వరి సాగులో ఉధృతమవుతున్న కాండం తొలిచే పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

మునగాల, జనవరి 29 (ప్రభాతవార్త)

యాసంగి వరి సాగులో ప్రస్తుతం కాండం తొలిచే పురుగు ఉధృతి ఎకు వ్వగా ఉందని మండల వ్యవసాయశాఖ అధికారి బి. అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వరి పైర్లు నారుమడి దశలోనూ, కొన్ని చోట్ల పిలక దశలోనూ ఉన్నాయన్నారు. గత సంవత్సరం యాసంగిలో కాండం తొలిచే పురుగు ఉధృతి వలన రైతులు అధికంగా నష్టపోయారన్నారు. ఈ ఏడాది యాసంగిలో కూడా నారుమడి, పిలక దశల్లో కాండం తొలిచే పురుగు, రెక్కల పురుగుల ఉధృతిని అధికంగా గమనించినట్లు ఆయన తెలిపారు. పురుగు ఉధృతిని నివారించడానికి దీపపు ఎరను, సోలార్ దీపపు ఎర లేదా లింగాకర్షక బుట్టలను అమర్చుకుని రెక్కల పురుగులపై నిఘా పెట్టాలన్నారు. పిలక దశలో ఎకరాకు మూడు లింగాకర్షక బుట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25-30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలని సూచించారు. నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలు లేదా 600 గ్రాముల ఫిప్రోనిల్ 0.3జి గుళికలు వేయాలన్నారు. ఒకవేళ నారుమడిలో వేయకపోతే 15 రోజుల వయసున్న పిలకదశలో ఉన్న వరి పైరులో ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో చల్లు కోవాలని సూచించారు. అదే విధంగా మొగిపురుగు నివారణకు సిఫారసు చేయ బడని ఇతర 10జి లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు గమనించాలన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించాలి

ఆర్‌సీవో అరుణకుమారి

నడిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త)

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం గురుకుల విద్యాలయాల సంస్థ నల్లగొండ రీజియన్ ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, డార్మిటరీ, ఆట స్థలం, పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో విద్యార్థులను చదివించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఆకర్షించేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు. మంచి ఉదాహరణలతో బోధన చేసి చదవడం, రాయడంలో నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని ఆర్‌సీవో అన్నారు. మంచిగా చదివే విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మైక్రో షెడ్యూల్, టీచింగ్ డైరీలు తదితర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లో నూరు శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు సకీ ్ద, గ్రాండ్



టెస్టులను నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విద్యార్థుల్లో పరిజ్ఞానాన్ని పరిశీలించి మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల సమయం సమీపిస్తున్నందున ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించి విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం. వసంత, ఎ.రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాకిటి మల్లయ్య మృతి బాధాకరం

-కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి (ప్రభాతవార్త):

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన వాకిటి మల్లయ్య మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లయ్య మృత దేహానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట అనంతుల మల్లేష్, మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య, కూన వెంకటయ్య, వాకిటి శ్రీశైలం, వాకిటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్య ఇవ్వాలి

-ఎంపీపీ భవాని పవన్ కుమార్

చింతపల్లి (ప్రభాతవార్త): విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని చింతపల్లి మండల ఎంపీపీ కొదూరు భవాని పవన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం మాల్(విటి నగర్) జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అడ్వయిజరీ కార్యదర్శిగా ఎన్నిక

నడిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త)



తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్(711) సూర్యాపేట జిల్లా అడ్వయిజరీ కార్యదర్శిగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న దొంగరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం లో ఆయనను ఎన్నిక చేసి నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం, అసోసియేట్ అధ్యక్షుడు కొండల్ తెలిపారు. లెక్చరర్ల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు ఆ సంఘం నాయకులు హర్షం ప్రకటించారు.

## ఆటో బైక్ ఢీకొని ఒకరు మృతి

మరొకరి పరిస్థితి విషమం

అనంతగిరి, జనవరి 29 (ప్రభాతవార్త)



ఆటో బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర వద్ద అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొజ్జగూడెం తండాకు చెందిన ధరావత్ బాలాజి(53) తన వ్యవసాయ పనుల నిమిత్తం కోదాడకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో తమ్మర వద్దకు రాగానే ఖమ్మం రోడ్డు నుండి కోదాడ వైపు వస్తున్న ఆటో బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న బాలాజి అక్కడికక్కడే మృతి చెందాడు. దాసోజు నాగేంద్రబాబుకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య నీలాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త)



తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్(711) సంఘంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న పలువురు లెక్చరర్లకు జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులు రావడంతో సోమవారం వారిని ఘనంగా సన్మా నించారు. ప్రిన్సిపాల్ ఎం. సోమయ్య ఆధ్వర్యంలో లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ కర్నాటి శ్రీధర్, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసో సియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిగామ ఈశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి ఉపేందర్, అడ్వయిజరీ కార్యదర్శులు శ్రీనివాసరావు, రజితలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంతో నమ్మకంతో తమకు పదవులను అప్పగించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పిచ్చిరెడ్డి, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

నూతనకల్,29జనవరి, (ప్రభాతవార్త):

తెలంగాణ ఉద్యమకారులు , తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ మండల కేంద్రంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపనలు చేయనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 71 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం, 5లక్షల వ్యయంతో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ పనులకు శంకుస్థాపన,కళ్యాణ లక్ష్మీ ,షాదిముబారక్ చెక్కుల పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు,సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన, ఎన్ఎస్‌యుఐ అనుబంధ విభాగాల నాయకులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వట్టిమర్తిలో కాలువ భూములను పరిశీలించిన అధికారులు

చిట్యాల రూరల్, జనవరి 29, (ప్రభాతవార్త):
చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులో ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి చేపట్టనున్న కాల్వ నిర్మాణం కోసం సర్వే చేసిన అలాయ్మెంట్లో పోనున్న భూములను సోమవారం డిఈ శ్రీనివాస్, ఈఈ సత్యనారాయణలు పరిశీలించారు. దీంతో భూముల పరిశీలనకు అధికారులు వచ్చిన విషయం తెలుసుకున్న ఆ గ్రామ రైతులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కాల్వ నిర్మాణంతో విలువైన భూములు పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బహిరంగ మార్కెట్ ప్రకారం కోల్పోనున్న భూములకు పరిహారం చెల్లించాలని అధికారులను రైతులు కోరారు. దీంతో స్పందించిన అధికారులు భూ పరిహారంపై జిల్లా కలెక్టర్తో చర్చించి అనంతరం కాల్వ నిర్మాణ పనులు చేపడుతామని రైతులకు హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నార్కట్పల్లి, జనవరి 29 (ప్రభాతవార్త)

మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు దేవస్థానం ఆవరణలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తి సుమారుగా 60-65 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. దేవాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఎన్.అంతిరెడ్డి తెలిపారు. మృతిని వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక కృషితోనే రోడ్డుకు మరమ్మత్తులు

### - ప్రభుత్వ విప్కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

వేములవాడ, (ప్రభాతవార్త).

మొన్న జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని తుర్కాశినగర్ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్కు అక్కడి స్థానికులు ఫాజుల్ నగర్-తుర్కాశినగర్ రోడ్డు కష్టాలను వివరించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అప్పుడు అక్కడి స్థానికులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఫాజుల్ నగర్ నుంచి తుర్కాశి నగర్ వరకు ఉన్న 3 కిలోమీటర్ల రోడ్డుపై మట్టి పోస్తూ తాత్కలిక మరమ్మత్తులు చేపట్టారు. త్వరలోనే తారు రోడ్డు వేసేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో తుర్కాశి నగర్ వాసుల రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు రోడ్డుకు తాత్కలికంగా మరమ్మత్తులు చేపట్టడంతో ఎన్నో ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న రవాణా కష్టాలు ఇక తీరనున్నాయని, తమ ఇబ్బందులను గుర్తించి, రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, (ప్రభాతవార్త).
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వచ్చే నెలలో సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రెట్టింపయ్యింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలలోపు కులగణన ప్రకటన చేయాలి

నల్లగొండ అర్బన్, జనవరి 29, (ప్రభాతవార్త):
పార్లమెంట్ సమావేశంలో బిసి బిల్లుపెట్టాలని జనగణలో కులగణన చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెట్లో బిసి అభివృద్ధికి 2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5,6 తేదీలలో ఛలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి పార్లమెంట్ వద్ద వేలాదిమంది భారీ ఎత్తున ధర్నా చేస్తున్నట్లు బిసి యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని గడియారం సెంటర్లో పూలే విగ్రహం వద్ద ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది బిసికార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, యువజనసంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, నాగుల వేణు యాదవ్, బిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, ఉద్యోగుల సంఘం జిల్లా



ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కంభంపాటి దుర్గ, దుడుకు తిరుపతయ్య, పగిళ్ల కృష్ణ, యువజన సంఘం ఉపాధ్యక్షులు వల్లకీర్తి శ్రీనివాస్, సదాశివ, రుదిగామ స్వామి, గంజి రాజేందర్, గంజి రంగనాయకులు, ఖమ్మంపాటి కనకయ్య, మునాస నాగరాజు, తాడిమనీల్ కుమార్, అంబటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న స్టాఫ్నర్సులకు నియామక పత్రాలు

### డిఎంహెచ్ఓ అనిమల్ల కొండల్రావు

నల్లగొండ అర్బన్, జనవరి 29, (ప్రభాతవార్త):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో 7వేల నర్స్ స్టాఫ్ నర్సులకు పరీక్షల మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించగా వారిలో నల్లగొండ జిల్లా నుంచి 269 మందికి ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లాలో కొంతమందికి ప్రభుత్వం ఉద్యోగం నియామక ఉత్తర్వులను నేరుగా అభ్యర్థులకు అందించేందుకు అధికారులు సమాచారం అందించారు. జిల్లాలో ఎంపికైన స్టాఫ్ నర్సులను హైద్రాబాద్కు బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఎంహెచ్ఓ అనిమల్ల కొండల్రావు తెలిపారు. సోమవారం జిల్లాలో ఎంపికైన స్టాఫ్ నర్సులకు డిఎంహెచ్ఓ కార్యాలయంలో సర్టిఫికేట్లను పరిశీలించి ఐడెంటికార్డులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న హైద్రాబాద్లోని ఎల్బీ స్టేడియంలో సిఎం రేవంత్రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే దీనికి సంబంధించి ఆఫీసర్లు సన్నద్ధం అవుతున్నట్లు తెలిపింది. జిల్లా నుండి ఆరు బస్సులను ఎంపికైనస్టాఫ్ నర్సులను హైద్రాబాద్కు తీసుకెళ్తామని తెలిపారు. ఈనెల 31వ తేది ఉదయం 9 గంటల లోపు అభ్యర్థులందరూ కార్యాలయానికి చేరుకోవాలన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ అర్బన్, జనవరి 29, (ప్రభాతవార్త):
ఆయా వ్యక్తులు, సంస్థలు, ఆసుపత్రులు ప్రజా ఉపయోగార్థం ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సంకల్ప సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నాదేండ్ల చంద్రమౌళి తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్లో గల సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఉచిత చెవి,ముక్కు, గొంతు, ఎండోస్కోపి క్యాంప్ను ప్రారంభించారు. ఈ ఉచిత క్యాంపుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చి ఉచిత క్యాంప్లో పాల్గొన్నారు. ఉచిత క్యాంప్కు విశేష స్పందన వచ్చింది. ఈనెల 30వ తేదిన కూడా క్యాంపు కొనసాగుతుందని, ప్రజల అధిక సంఖ్యలో వచ్చి క్యాంప్ను సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సూపర్స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బి.



వెంకటేశం, డాక్టర్ ఆర్.శరవనన్, డాక్టర్ కరిముల్లా,డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ సాయికుమార్రెడ్డి, డాక్టర్ రవితేజ, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశల వారీగా అభివృద్ధికి కృషి చేస్తా

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - మారుపాక గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభం

వేములవాడ, (ప్రభాతవార్త).
దశల వారీగా అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో నూతన పల్లె దవాఖానతోపాటు సిసి రోడ్లకు భూమి పూజను జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పల్లె దవాఖానాల ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉంటే దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులోనే పల్లెల ద్వారా చికిత్స జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంను ఒకవైపు అభివృద్ధిని మరోవైపు కొనసాగిస్తుందని అన్నారు. అభివృద్ధి అనేది కొనసాగిస్తూ మన ప్రాంతాన్ని రంగంలో అగ్రగామిగా ఉండటానికి కృషి చేస్తామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణాలతోపాటు రైతులకు ఉపయోగపడే వరి కల్లాలని త్వరలో నిర్మించుకుంటామని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా చేస్తామని అన్నారు. అందులో భాగంగా గెలిచిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంపు వంటి పనులు



జరిగాయని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలని రవాణా శాఖ మంత్రిని కోరగా, 9 బస్సులను మంజూరు చేశారని అన ఆనరు. త్వరలోనే మిగతా హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

# సామాజిక చైతన్యంలో కవుల పాత్ర చాల కీలకం

### ఉదయ సాహితీ రంగంలో కవులను తీర్చిదిద్దటం అభినందనీయం

### - డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

సామాజిక చైతన్యంలో కవులు తమ పాత్రను చాలా కీలకంగా పోషిస్తున్నారని ఉదయ సాహితీ రంగం ద్వార అనేక మంది కవులను తీర్చిదిద్దటం ఎంతో అభినందనీయమని సినారే పురస్కార కమిటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేం ద్రంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఉదయ సాహితీ అవిర్భావ రాష్ట్ర కవితా పోటీల విజేతలకు బహుమతులు అందించటానికి ఆయన ముఖ్ యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రం రాజిరెడ్డి అద్యక్షతన ఏర్పడిన నూతన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయ సాహితీ రంగం ద్వార నూతనంగా అనేక మంది కవులును తీర్చిదిద్దిన ఘనత సాధించటం పట్ల ఆయన ఉదయ సాహితీ రంగంను అభినందించారు. కవులు తమ స్పందనతో ప్రకటించే భావనలు సమాజానికి ఎంతో ప్రేరణ దాయకమన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సంస్థ సలమాదారుడు దాస్యం సేనాదిపతి మాట్లాడుతూ ఉదయ సాహితీ సంస్థ అనేక సాహితీ ప్రక్రియల్లో కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఎంతో అభినందనీయమన్నారు. కవులు కవితా వ్ని కవిత్వంలా రాయాలన్నారు.




ఈ సందర్భంగా ఉదయ సాహితీ రాష్ట్ర అద్యక్షుడు దాస్యం లక్ష్మయ్య తమ సంస్థను వివిధ జిల్లాలకు విస్తరిస్తూ కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కవితా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులతో పాటు శాలువా కప్పి సన్మానించారు. ఉదయ సాహితీ అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేజర్ రేళ్ల సంజీవ్,గౌరవ అధ్యక్షుడు నంది శ్రీనివాస్, గుండు రమణయ్య, వెగ్గలం ఉషశ్రీ, కొమురోజు మాధవి, ఎస్.నాగినేని, విజయలక్ష్మి శ్రీనివాస్ చిందం సునిత, డాక్టర్ తిర్మలారెడ్డి, విజయపాల్‌రెడ్డి, నగునూరి రాజన్న ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ అవరణలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు

### జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిబాఫూలే చదువుల తల్లి సావిత్రిబాఫూలే వి గ్రహాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత చేస్తున్న విజ్ఞప్తులు తాను పూర్తిగా మద్దతు తెలుపుతున్నానని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. సోమవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ అవరణతో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అసెంబ్లీ స్పీకర్‌ను కవిత కోరుతుండటంతో మంథని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తల పక్షాన తాము సంపూర్ణమద్దతు తెలుపుతున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు మహనీయుల చరిత్రను ప్రజలకు తెలియనియలేదన్నారు. అసెంబ్లీలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉందన్నారు. ఈవిషయంపైన నియోజకవర ంలోని బిఆర్ఎస్‌నాయకులు ఎమ్మెల్సీ కవిత ఆలోచనలను బలపరుస్తూ సంతకాలు



సేకరించి అసెంబ్లీ స్పీకర్‌కు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, నక్క శంకర్, వేల్పుల గట్టయ్య,గొబ్బూరి వంశీరాజ్, కొట్టే రమేష్, ఆసిఫ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఎన్నికల్లో పెర్క శ్యాంకు మద్ధతుగా ఉంటాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంను స్థానిక వైట్‌హౌస్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా సమావేశం అయ్యారు. సుదీర్ఘ చర్చ అనంతరం రానున్న ఎంపీ ఎన్నికల్లో టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంకు పూర్తి మద్ధతు ఉంటుందని తెలియజేశారు. విద్యావంతుడు, స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పెర్క శ్యాం ప్రజలకు సేవ చేసే అవకాశం పార్టీ కల్పించాలని, దానికి అవసరం అయిన ప్రతి సందర్భాలలో తమ మద్ధతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గర్రెపల్లి రాజేశం, కార్య నిర్వహణ అధ్యక్షులు ఎస్‌కె.ముస్తాఫా, జిల్లా కోశాధికారి మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చిప్పకుర్తి శంకర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన వెంకన్న, మంథని డివిజన్ అధ్యక్షులు బొద్దుల జగన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జనగామ రవి, జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, జనగామ రవి, కృష్ణమాచారి తదితరులున్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని -ప్రభాతవార్త



జాతీయ స్థాయి కరాటేపోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు ప్రతిభ కనభర్చి పతకాలు సాధించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణమండపంలో జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించగా మంథనికి చెందిన జపాన్ షిటోరయా కరాటే విద్యార్థులు కట, కుమతి విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు వెండి పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన వారిలో తాటి క్రిష్, విరాట్, బండారి మణికంఠ, వెండి పతకాలు సాధించిన వారిలో అక్షయ కీర్తన్ ఎండి ఇక్ర ఉన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను కాయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి.నరేందర్, కోశాధికారి సాయికుమార్ , కాయ్ రిఫరి కమీషన్ చైర్మన్ పాపయ్య, శిక్షకులు కావేటి సమ్మయ్య విద్యార్థులను అభినందించారు.

# 'వార్త ' కు స్పందన

## రేషన్ దుకాణాలను తనిఖీలు చేసిన రెవెన్యూ అధికారులు

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని రేషన్ దుకాణాల్లో సోమవారం రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆదివారం 'వార్త ' దినపత్రిలో 'సరిహద్దులు దాటుతున్న సబ్సీడీ బియ్యం ' అంటూ వార్త కథనం ప్రచురితం కావటంతో స్పందించిన ఆర్డీవో హనుమనాయక్ మండలంలోని అన్ని రేషన్ దుకాణాల్లో బియ్యం స్టాకు రిజిష్టర్లతో పాటు నిల్వ ఉన్న బియ్యం వివరాలు సేకరిచారు. మంథని పట్టణంతో పాటు మండలంలోని పలురేషన్ దుకాణాల్లో ఆర్ఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము మంథని పట్టణంతో పాటు మండలంలోని రేషన్‌దుకాణాల్లో రికార్డులను, నిల్వ ఉన్న బియ్యం స్టాక్‌ను తనిఖీ చేస్తున్నామని ఆర్ఐ రాజిరెడ్డి తెలిపారు. తమ నివేదికనను ఉన్నతాధికారులకు అందిస్తామని ఆయన తెలిపారు.

# మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు రక్తపరీక్షలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సోమవారం అనిమీయా ముక్త్ తెలింగాణ కార్యక్రమంలో భాగంగా 110 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 5గురు విద్యార్థులు రక్తహీనతతో ఉన్నారని వారికి ఆరోగ్య సూత్రాలు మెడిసిన్ అందించటం జరిగిందని మెడికల్ ఆఫీసర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోల హెచ్ఎం శైలజ, ఫార్మసిస్టు రఘునాయక్ ఎఎన్ఎం సరోజనతో పాటు ఉపాధాయులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన బిజెపి నాయకులు

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన చందుపట్ల సునీల్‌రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో బిజెపి నాయకులు సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులై తొలిసారి మంథని కి వచ్చిన సందర్భంగా ఆయనకు అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్ శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెన్సార్‌బోర్డు సభ్యుడు భోగోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, క్యాతం వెంకటరమణ, పోతరవేణ క్రాంతికుమార్, కోరవేన మల్లికార్జున్, లక్షణ్, శంకర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సంకష్టహార చతుర్థి పూజలందుకున్న మంథని మహాగణపతి

## అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

మంథని - ప్రభాతవార్త

సంకష్టహార చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మచెరువు కట్ట వీధిలో ఉన్న మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతినెల పౌర్ణమి తరువాత సంకష్టహార చతుర్థి వస్తుంది. ఈరోజు భక్తులు సంకష్టహార ఉపవాసాలు ఉండేవారు గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. సంకష్టహార చతుర్థి రోజున మంథని పట్టణం నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి అనేక మంది భక్తులు దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిస్తారు. ఉపావాస దీక్షలు చచ ేసేవారు చంద్రోదయం అన ంతరం ఉపావాసదీక్షలు విడిచిపెడు తారు. ఈ సందర్భంగా దేవ ాలయం అర్చకులు పల్లి స ంజీవ్, పల్లి రాము దేవాల యాన్ని దాతల సహాకా రంతో అం దంగా పూలతో అలకంరించారు.



# శాంతి భద్రత పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

## - పెద్దపల్లి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.కృష్ణ




పెద్దపల్లి, ప్రభాతవార్త.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని పెద్దపల్లి నూతన సిఐ ఆర్.కృష్ణ అన్నారు. పెద్దపల్లి సిఐగా పని చేసిన బి.అనిల్ కుమార్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, లక్షెటిపేటలో సిఐగా పని చేసిన ఆర్.కృష్ణను పెద్దపల్లి సిఐగా నియమిస్తూ ఐజిపి తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టి, మాట్లాడారు. ప్రధానంగా యువత సన్మార్గంలో నడవాలని అన్నారు. యువత చెడు మార్గాలు పట్టి, చెడు వ్యసనాలకు బానిసలుగా మారి, ఈ క్రమంలో పలు నేరాల్లో నిందితులుగా మారుతున్నారని అన్నారు. యువతపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, తల్లిదండ్రులు కూడా వాటి పిల్లలను ఓ కంట కనపెడుతూ ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తుల సంచారంపై పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు.

# టిఎన్‌జీవో అసోసియేట్ అధ్యక్షుడు నూగూరి సుధీర్‌కు శ్రద్ధాంజలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా టిఎన్‌జీవో అసోసియేట్ అధ్యక్షులు నూగూరి సుధీర్ గుండెపోటుతో ఈ నెల 26న మృతి చెందగా, టిఎన్‌జీవో సంఘం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ఐడిఓసి కాంప్లెక్స్ ముందు జిల్లా ఉద్యోగులందరూ సుధీర్ ఆత్మకు శాంతి కలగాలని నివాళి అర్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌లు శ్యాం ప్రసాద్ లాల్, జె.అరుణశ్రీ పాల్గొని సుధీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి ప్రవీణ్, జిల్లా గెజిటెడ్ సంఘం అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎస్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, కార్యదరెఖ్శి మేనేని సందీప్ రావు, కోశాధికారి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్లు కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డితోపాటు అయిరెడ్డి సందీప్ రెడ్డి, ప్రవీణ్, ఆకుల సురేష్, అంజి, పిస్క సత్యనారాయణ, అనిత, రేగళ్ల రమాకాంత్,



గంగారెడ్డి, విష్ణు, శ్రీకాంత్, పురుషోత్తం, రాజయ్య, సంపత్, రఫీ, శివ, రాజేందర్, రాజారత్నం, ప్రేమ్, స్వప్న, సంజీవ రాణి, అమృత్, అజయ్, సౌమ్య తదితరులున్నారు.

# గని ప్రమాదంలో మరణించిన సమ్మిరెడ్డికి నివాళులు అర్పించిన గుర్తింపు సంఘం

## సమ్మిరెడ్డి కుమారునికి ఫోర్మెన్ ట్రెయినీగా ఉద్యోగం ఇవ్వడానికి అంగీకారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియా జిడికె 2ఎ ఇంక్లయిన్‌లో మైనింగ్ సర్దార్‌గా పని చేస్తున్న సమ్మి రెడ్డి విధి నిర్వహణలో ఈ నెల 22న జరిగిన గని ప్రమాదానికి గురై వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు. ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కావి ఎనేని ఆసుపత్రికి పంఎి నప్పటికీ అక్కడ సరైన చి కిత ్స చేయలేదని మళ్లీ యశోద ఆసుపత్రికి పంపటం జరిగింది. ఐనప్పటికీ తీవ్ర గాయాల పాలైన సమ్మిరెడ్డి ప్రాణాలు కోల్పోవటం అత్యంత విచాకరమని, అతని మరణం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుందని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సోమవారం ఉదయం సమ్మిరెడ్డి పార్థివ దేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తీసుకు రాగా, గుర్తింపు సంఘం నాయకులు, కార్యకర్తలు చేరుకొని, రావాల్సిన నష్టపరిహారం గురించి, వారసులకు తగిన ఉద్యోగం గురించి అధికారులతో చర్చలు జరిపామని ఆయన తెలిపారు. మైనింగ్‌స్టాఫ్ ఉద్యోగులతోపాటు ఇతర యూనియన్‌ల నాయకులు, ముఖ్యంగా ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు సమ్మిరెడ్డి కుటుంబానికి అండగా ధర్నా మూడు గంటల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సింగరేణి సిఅండ్ఎండి డైరెక్టర్ పా, జనరల్ మెనేజర్ పర్స నల్తో ఫోన్‌లో చర్చించి, సమ్మిరెడ్డి కుమారునికి (బిటెక్), ఫోర్మెన్ ట్రెయినీగా లేదా సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఉద్యోగం ఇచ్చేందుకు యాజమాన్యంతో మాట్లాడి అంగీకరింపజేశారు. గతంలో లేనటువంటి ఈ ప్రత్యేక అంగీకారాన్ని మైనింగ్ స్టాఫ్ సోదరులు హర్షిస్తూ అభినందించారు. రెండు సంవత్స రాల క్రితం శ్రీరాంపూర్ 3వ ఇంక్లయిన్‌లో నలుగురు కార్మికులు గని ప్రమాదంలో చనిపోయిన వారి వారసులకు బదిలీ వర్కర్స్ గానే ఇచ్చారు. ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ సూటబుల్ జాబ్ ఇప్పించలేకపోయారని, కానీ ఇప్పుడు స్పెషల్ కేసుగా పరిగణించి, ఫోర్మెన్ ట్రెయినీగా ఎఐటియుసి కృషి ఫలితంగా ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. గుర్తింపు సంఘంగా ఇది ఎఐటియుసి విజయంగా భావిస్తూ, సిఅండ్ఎండికి, ఇతర అధికారులకు ఎఐటియుసి ధన్యవాదాలు తెలిపింది. కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, సంకే అశోక్, ఎస్.వెంకట్ పాల్గొన్నారు. సమ్మిరెడ్డి పార్థివ దేహంపై పూలమాలలు వేసి, నాయకులు నివాళి అర్పించారు. అనంతరం పార్థివ దేహాన్ని అతని స్వగ్రామం వరంగల్ జిల్లాలోని దస్తగిరి పల్లెకు తీసుకెళ్లారు.



# సంకష్టహార చతుర్థి పూజలందుకున్న మంథని మహాగణపతి

మంథని - ప్రభాతవార్త

సంకష్టహార చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మచెరువు కట్ట వీధిలో ఉన్న మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతినెల పౌర్ణమి తరువాత సంకష్టహార చతుర్థి వస్తుంది. ఈరోజు భక్తులు సంకష్టహార ఉపవాసాలు ఉండేవారు గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. సంకష్టహార చతుర్థి రోజున మంథని పట్టణం నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి అనేక మంది భక్తులు దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిస్తారు. ఉపావాస దీక్షలు చచేసేవారు చంద్రోదయం అనంతరం ఉపావాసదీక్షలు విడిచిపెడుతారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము దేవాలయాన్ని దాతల సహాకారంతో అందంగా పూలతో అలకంరించారు.

# ప్రమాదంపై విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 2ఎ బొగ్గు గనిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సమ్మిరెడ్డి అనే సర్దార్ మృతి చెందాడు. సమ్మిరెడ్డి మృతదేహాన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రికి సోమవారం తరలించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమ్మిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంంగా ఆయన సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగిందని, సమ్మిరెడ్డి కుటుంబాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సింగరేణి యాజమాన్యంను కోరారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలగా అండగా ఉంటామని అన్నారు. గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు సమ్మిరెడ్డి శ్వాస విడటం చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర గతంలో కంటే ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అన్ని విభాగాల సమన్వయంతో పని చేసి సమ్మక్క సారలమ్మ జాతర గతంలో కంటే ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని ఆయన సందర్శించారు. గద్దెల వద్ద కొబ్బరికాయ కొట్టిన అనంతరంఏ విభాగాలు ఏఏ పనులు చేయాలో దిశా నిర్దేశం చేశారు. ముందుగా జాతర పరిసరాలలో ఓబి మట్టితో నింపి ఎగుడు దిగుడు లేకుండా సింగరేణి సంస్థ సరి చేయాలని అన్నారు. ఆ తరువాత వాణిజ్య దుకాణాలు, పోలీస్ కంట్రోల్ రూమ్స్, వార్స్ రూమ్స్, మెడికల్ రూమ్, మీడియా రూమ్, ఎంట్రీ ఎగ్జిట్ తదితర అన్నింటిని పొందు పరిచి, లే అవుట్ తయారు చేయాలని అన్నారు. లే అవుట్ ప్రకారం క్రమపద్ధతిలో స్టాల్స్ ఏర్పాటు చేయించాలనిఅన్నారు. రోడ్డు వైపునకు కొట్టుకుపోయిన బోటును క్రేన్ సహాయంతో నది వద్దకు చేర్చి ప్రారంభించానికి సిద్ధంగా ఉంచాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. జాతర స్థలం వైపు ఉన్న శ్మశాన వాటిక గోడను సింగరేణి సంస్థ ఎత్తు పెంచాలని, అప్పటి వరకు తాత్కలికంగా తడకలు ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరి ఒడ్డు పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. మేడారం తరహాలో ఈ ప్రాంతంలో శ్వాత ప్రాతిపదికన పనులు చేపట్టి సమ్మక్క జాతరకు వైభవం తీసుకు రావడంతోపాటు సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ధడానికి సింగరేణి సంస్థ చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగాకార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, మహంకాళి స్వామి, ముస్తాఫా, నగర కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఎన్టీపీసీ అధికారి సూర్య నారాయణ, ఆర్ఎఫ్‌సి అధికారి వంశీకృష్ణ, సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావు, ట్రాన్స్‌కో ఎడిఇ శ్రీనివాస్, దేవాదాయ శాఖ అధికారులు సుజాత రెడ్డి, కాంతా రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా గోదావరిలో పడవను స్వయంగా ఎమ్మెల్యే నడపగా, అధికారులు, పాత్రికేయులు ఎక్కి కాసేపు నది విహారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## మారేపల్లికి బస్సును పునరుద్ధరించాలని హైకోర్టు కోర్టు ఆదేశం

హాలియా, ప్రభాతవార్త జనవరి 29 : అనుముల మండలంలోని మారేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలని హైకోర్టు ఆర్టీసీ యజమాన్యానికి ,నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు హైకోర్టు న్యాయవాది హరుణ్అంజద్ తెలిపారు. సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుమారేపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నప్పటికీ కొన్నికారణల వల్ల గత 16 నెలల క్రితం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని నిలిపివేసింది. బస్సు సౌకర్యాన్నికల్పించాలని గ్రామస్తులు పలుమార్లు నల్లగొండ డిపో మేనేజర్‌కు విన్నవించినా ఎటువంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. తిరిగి మారేపల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పున ప్రారంభించాలని తాను హైకోర్టులో రిట్ ఫిటిషన్ దాఖలు చేశామన్నారు. ఫిటిషన్‌ను విచారించిన హైకోర్టు న్యాయవాది జస్టిస్ నాగేష్ భీమాపాక రెండు వారాల్లో మారేపల్లి గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్దరించాలని ఆర్టీసీ యజమాన్యానికి, జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త జనవరి 29 : నల్లగొండ జిల్లా కలెక్టర్ హరి చందనను నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు శుభాకాంక్షలను తెలియజేసి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగించాలని, నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## గంజాయి వినియోగదారుల్లో పరివర్తన రావాలి

కోదాడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త



గంజాయి రవాణా, సరఫరా, వినియోగం, నియంత్రణ చర్యల్లో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోదాడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం నందు డివిజన్ స్థాయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ల నందు నమోదైన గంజాయి కేసులపై సమీక్ష చేసి గంజాయి కేసుల దర్యాప్తులో ప్రణాళిక పాటించాలని, అన్ని విషయాలను రికార్డు నందు నమోదు చేయాలని, నిందితుల యొక్క గుర్తింపు రికార్డు చేయాలని సూచించారు. కేసుల దర్యాప్తులో పాటించాల్సిన మెళకువలపై సలహాలు, సూచనలు అందించారు. గంజాయి రవాణా, సరఫరాను కట్టడి చేయాలని, నిఘా పెంచాలని ఆదేశించారు. గంజాయి వినియోగదారులను గుర్తించి వారిలో పరివర్తనకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. గంజాయి నిర్మూలనలో నిఘా లోపం లేకుండా పటిష్టంగా పనిచేయాలని హెచ్చరించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి నిర్మూలనలో యువత పోలీస్ వారికి సహకరించాలన్నారు. గంజాయి సమాచారాన్ని పోలీస్ వారికి అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దన్నారు. అనుకోకుండా మార్పు వచ్చే పిల్లలు, విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దృష్టి ఉంచి అలాంటి వారిని మంచి మార్గంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాము, వీరరాఘవులు, రామకృష్ణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి



జాతీయ రహదారిపై రైతుల ధర్నా, రాస్తారోకో



హాలియా, ప్రభాతవార్త జనవరి 29 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎడమ కాల్వ సూరేపల్లి మేజర్ వద్ద జాతీయ రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మేజర్ కింద గ్రామాల రైతులు రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను , బోర్లను నమ్ముకొని ఎడమ కాల్వ కింద రైతులు 30 శాతం మంది వరి పంటలు వేశారని నేడు అవి ఎండిపోయే దశలో ఉన్నాయని అన్నారు. రైతులుకష్టపడి ఎకరాకు 25వేలు ఖర్చు పెట్టి ఉన్నారని తెలిపారు. ఎరువులు, బావులు, బోర్లు,కుంటలు పూర్తిగా ఎండిపోయి, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయని, ఈ సందర్భంలో సాగర్ ఎడమ కాల్వ ద్వారా తాగు, సాగునీటి కోసం నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని, ఎండిపోతున్న పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రిజర్వాయర్‌లో నీటి నిల్వ లేదని సాకుతో నీటి విడుదలను ప్రభుత్వం అలసత్వం చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అనేక మంది అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గతంలో ప్రభుత్వాలు ప్రాజెక్టులో 505 టీఎంసీలు ఉన్నప్పుడు కూడా రైతు సంఘం వత్తిడితో రైతన్నకి సాగునీటిని అందించిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఎడమ కాల్వ కింద ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలలోని అనేక మంది రైతులు ఎన్నో ఆశలతో రబీలో వరి పంటలు సాగు చేస్తున్నారని వారబందిగానైన ఒకసారి నీటిని విడుదల చేసి రైతన్నను ఆదుకోవాలని సీఎం, భారీ నీటిపారుదల శాఖల మంత్రులనుకలిసి వినతి పత్రాలు అందించామని ప్రభుత్వంలో ఇప్పటి వరకు కదలిక లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారులు, స్థానిక ఎమ్మెల్యేల ద్వారా సమస్యలను గుర్తించి పరిశీలించి నిర్ణయం తీసుకొని నీటి విడుదల చేసి రైతులను, మూగజీవాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్, కోమండ్ల గురవయ్య, నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, రైతులు రావుల ముసలయ్య, నర్సింహా, జానపాటి సైదయ్య, సింగడిశెట్టి నాగయ్య, కొండేటి సైదయ్య, రావుల అంజనేయులు, కొండేటి నాగయ్య, చారి, రవితేజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త జనవరి 29 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఈనెల 31వ తేదీన నాగార్జునసాగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఆయన వెంట మాజీ ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ ఉన్నారు.

## కిడ్స్‌లో సిడిఈ శిక్షణ



నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త

కామినేని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ కళాశాల ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పిడ్యాట్రిక్ డెంటిస్ట్రీ విభాగం వారు ఫోటోగ్రఫీ శిక్షణ సిడిఈ నిర్వహించారు.ప్రముఖ పిడోడాంటిస్ట్ మరియు ఫోటోగ్రాఫర్ డా॥వేవేంద్ర నాగ్‌పాల్ కార్యక్రమానికి గెస్ట్ స్పీకర్‌గా విచేసి ఇంట్రోరల్, ఎక్స్‌ట్రా ఒరల్ తదితర ఫోటోగ్రఫికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా వివరించి విద్యార్థులకు లైవ్ డెమోతో శిక్షణను అందజేశారు.కార్యక్రమంలో కిడ్స్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ కమినేని సూర్యనారాయణ, వైద్యులు శేఖర్, పి.మహేష్,ఈ.రాజేందర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, కిరణ్మయి, లలితా దేవి, ఇతర సిబ్బంది, పిజిలు, ఇంటర్న్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలల అభివృద్ధికి కృషి చేసిన అధికారికి ఘన సన్మానం



నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లాలోని ఉత్తమ అధికారులకు పురస్కారాలు అందిచారు.నల్లగొండలో నిర్వహించిన వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీల చేతుల మీదుగా ఆయా అధికారులు పురస్కారాలను అందుకున్నారు.మండల అభివృద్ధి అధికారుల విభాగంలో నార్కట్‌పల్లి మండల అభివృద్ధి అధికారి గుండగాని యాదగిరికి ఉత్తమ అధికారిగా పురస్కారం అందజేశారు.ఆయనకు ఈ పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల పంచాయితీ కార్యదర్శులు మరియు ఇతర సిబ్బంది ఆయనకు శాలువాలతో ఘన సన్మానం చేశారు.మండలంలోని అన్ని గ్రామాలలో కూడా అన్ని రంగాలలో కూడా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ నిరంతరం ఆయా గ్రామాల అభివృద్ధికి అహర్నిషలు కృషి చేసి మండలాన్ని అభివృద్ధి పరచడమే కాకుండా నిరంతరం అందరితో కలిసి మెలిసి ఉత్సాహంగా అందరితో పనులు చేయించి తమలో ఒకరిగా ఉన్నారని కార్యదర్శులు ఆయనను పొగిడారు.ఇంతటి కృషవలుడు తమ అధికారిగా ఉండి మండల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు వారు హర్షం వ్యక్తం చేశారు.ఆయన సారధ్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అన్ని గ్రామాలను కూడా అభివృద్ధి పథంలో జిల్లా కు ఆదర్శంగా నిలుపుతామని అన్నారు.కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి



నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త : మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించి నియమ నిబంధనలను పూర్తిగా పాటించాలని స్థానిక ఎస్సై ఎన్.అంతిరెడ్డి అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండల నూతన ఎస్సైగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.ప్రజల సహకారంతో తన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని అన్నారు.

# బాలికల పట్ల వివక్ష చూపొద్దు - సీడీపీఓ లావణ్య కుమారి

**చింతపల్లి ప్రభాతవార్త:**

బాలికల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారిని బాలురతో సమానంగా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని సీడీపీఓ లావణ్య కుమారి అన్నారు. సోమవారం తీదేడు సెక్టార్ ఘడియ గౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జాతీయ బాలికల వారోత్సవ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లావణ్య కుమారి మాట్లాడుతూ.. బాల్య వివాహల గురించి, బేటి బచావో, బేటి పడవో, బాలికల సంరక్షణ గురించి వివరించారు. తల్లిదండ్రులు ఆడ పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారికి మగపిల్లలతో సమానంగా విద్యతోపాటు ఇతర అవకాశాలు కల్పించాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదుగుతున్నారన్నారు. బాలికలను ఇంటికి భారంగా భావించడం వల్లే భ్రూణహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికల సంఖ్య తగ్గిపోవడం వల్ల సమాజంలో దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయని అన్నారు. ఆడపిల్లలు దేశానికి గర్వకారణమని, వారిని పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం



అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టిన పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ లోఇ్మ, వెంకటమ్మ, వీణ, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# లింగన్న మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

**...విప్లవ జోహార్లు అర్పించిన నాయకులు**

**చండూరు/గట్టుప్పల,29జనవరి, ప్రభాతవార్త:**



ప్రజా నాట్యమండలి సీనియర్ కళాకారుడు, వాయిలపెల్లి సిపిఎం పార్టీ నాయకులు కామ్రేడ్ కుక్కల లింగన్న అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. లింగన్న మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని, ఆప్యాయంగా మాట్లాడే లింగన్న మా నుండి దూరం కావడం చాలా బాధాకరమని గట్టుప్పల్ సిపిఎం పార్టీ టౌన్ శాఖ తరుపున విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని ఆ పార్టీ యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎండి జాంగీర్ , జిల్లా నాయకులు దోనూరి నర్సి రెడ్డిలు అన్నారు. సోమవారం లింగన్న భౌతికకాయాన్ని సందర్శించి విప్లవ జోహార్లు అర్పించారు. కమిటి సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిసిఎం సెక్రటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం, గట్టుప్పల మండల నాయకులు కర్నాటి తుకారాం, పెదగాని నరసింహ,సీనియర్ నాయకులు , పార్టీ సభ్యులు తదితరులు జోహార్లు అర్పించినవారిలో ఉన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**...సర్పంచ్ చూడి లింగారెడ్డి**

**నూతనకల్,29జనవరి, ప్రభాతవార్త:**

విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సర్పంచ్ చూడి లింగారెడ్డి అన్నారు. సోమవారం తాళ్ల సింగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అప్‌గ్రేడ్ మై క్లాస్ రూం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు 40వేల రూపాయల విలువగల గ్రంధాలయ పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించి, పుస్తక ప్రదర్శనను తిలకించి , పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని, లోకజ్ఞానాన్ని పెంపొందించే అనేక రకాల పుస్తకాలను చదివే అలవాటు పాఠశాల దశలోనే ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలని కోరారు. నేటి బాల బాలికలు, యువత సామాజిక మాధ్యమాలకు బానిసై చదువుని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పుస్తకాలే వారి భావి జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశిస్తాయని, పుస్తక పఠనంతో జ్ఞానంపెరుగుతుందన్నారు. అప్‌గ్రేడ్ మై క్లాస్ రూం సంస్థ ప్రతినిధి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసుతుల కల్పనకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామి ఇచ్చారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపయోగించు కోవాలని కోరారు. అనంతరం రవికుమార్‌కు సర్పంచ్, ప్రధానో పాధ్యాయులు , ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండు వెంకట నారాయణ, భిక్షం ,మధుసూదన్ రెడ్డి,వెంకటయ్య, దేవరాజు, సంధ్యారాణి, హనుమంతు, వెంకటేష్, రమేష్, అనిత,శోభన్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాంధీజి విద్యాసంస్థలో 44వ వార్షికోత్సవ సంబరాలు

**...ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

**చండూరు,29జనవరి, ప్రభాతవార్త:**



ఈనెల 31న చండూరు మండల మున్సిపాలిటీ కేంద్రంలో గల గాంధీజి విద్యాసంస్థలో 44వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానునన్నట్లు తెలిపారు. అదే విదంగా జబర్దస్త్ కామెడీ నటులు గడ్డం నవీన్, అప్పారావులు వస్తున్నా రని, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి హాజరవుతున్నారని అన్నారు. 44వ వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, స్థానికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు**

**మునుగోడు జనవరి 29 ప్రభాతవార్త**

ఉపాధి హామీపథకంలోని పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు గ్రామసర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో నిల్వఉన్న ఒం డ్రుమట్టిని రైతులు పం ట పొలాల్లో రైతులు పోయించుకోవాలన్నారు. చవట నేలలు కాస _ సారవంతమైన నేలలుగామారి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. చెరువులోని ఒండ్రుమట్టి ని తొలగించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటకుండా నీటి నిల్వలు పెరుగుతాయన్నారు. పనులు అవసరం ఉన్నరైతులు ఉపాధి అధికారులను సంప్రదించాలన్నారు.



ప్రతి ఒక్క కూలీకి రోజుకు రూ.280లు వచ్చేలా అధికారులు పనులు కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల, ఉపాధిహామీ కూ లీలు, ట్రాక్టర్ల యాజమానులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలు ప్రారంభం

**మఠంపల్లి జనవరి 29 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని కానుకమాత తిరునాళ్ల సందర్భంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు శుభవార్త చర్చి ఫాదర్ మార్టిన్ పసల, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ సోమవారంప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని, కానుకమాత చర్చి తిరునాళ్ల సందర్భంగా నాలుగు రోజులపాటు జరగనున్న ఈ క్రీడలను విజయవంతం చేసేందుకు కమిటి సభ్యులు కృషి చేయాలని, తిరునాళ్ల సందర్భంగా చర్చిలో మూడురోజులపాటు జరగనున్న ప్రత్యేక ప్రార్ధనల్లో వివిధ చర్చిలకు చెందిన మత గురువులు, క్రైస్తవభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ఆయన అన్నారు. అనంతరం క్రీడల నిర్వాహకులు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రానున్న కబడ్డీ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కానుకమాత చర్చి కమిటి అధ్యక్షుడు కొత్త_పల్లి శౌరి, దైద రాయలు, దేవపంగు ప్రసాద్, ఆరాల వీరస్వామి, కొత్తపల్లి రాజేష్, కొత్త బాబు, జయరాజు, సుధాకర్, చర్చి కమిటి పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 29 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయం లో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన గట్టు తేజస్వి నిఖిల్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్ధిక సహాయాన్ని తుర్కపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ సోమవారం అందజేశారు. అరవింద్, కసిర బోయిన సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆకుల జగతయ్యను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాపురం ఉపసర్పంచ్ సీతరాజు, బోయిన బిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పుల్లెల లక్ష్మణ్, కసిరబోయిన పరమేష్ యాదవ్, ఆకుల బాలరాజు, జహంగీర్, రాజమల్లు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జేవీర్



**పెద్దవూర, జనవరి 29:**

నాగార్జునసాగ్చర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా రూ.20లక్షలతో వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవానికి నల్లగొండ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ నరాల కొండయ్యను కుర్చీలో కూర్చో బెట్టి ఘ నంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, స్థానిక ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రె డ్డి, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గోన వివేక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు గోన విష్ణువర్ధన్‌రావు,మాజీ జిల్లా జడీ ్ప వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, పెద్దగూడెం సర్పంచ్ మల్లారెడ్డి, చింతపల్లి సర ్పంచ్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్యయాదవ్, శంకర్‌నాయక్, తుమ ్మలపల్లి చం ద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడివో గోళ్ల లక్షి ్మ, పంచాయతీరాజ్ అధికారులు, వారు ్డమెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీస్వయంభు శంభులింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

**మేళ్లచెరువు జనవరి 29 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరసా ్వమివారి ఆలయంలో సోమవారం శిరసున గంగతో విరాజిల్లుతున్న శ్రీస్వయంభు శివలింగమునకు ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, బిళ్వఅర్చనలు, హారతులు, అన్నప్రసాద విత రణ, గుడిసేవలు, విశేష అరనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర ్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరి ్సంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాధితులను అదుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ బైపాస్‌లో అదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అరుగురి కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాల న్నారు. ఎన్నికల సందర్భ ంగా నందిపాడ్, చింతపల్లి కూడళ్ల వద్ద అండర్ పాస్ నిర్మాణానికి హామీ ఇచ్చామని, ప్రమాదాల నివారణకు ప్రస్తుత పాలకులు వాటిని నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని భాస్కర్‌రావు కోరారు. అయన వెంట బిఅర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి ఫణికుమార్, చిరుమామిళ్ల వేణగోపాల్‌రావులున్నారు.

# ముగిసిన సామాజిక తనిఖీ

**మిర్యాలగూడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండల పరిధిలో 2022వ సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ సోమవారం ముగిసింది. మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో 46 గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై అధికారులు తనిఖీ నివేదికలు చదివి ప్రకటించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ప్రిసైడింగ్ అఫీసర్ నవీన్, డివిఓ వేణుగోపాల్‌రావు, అంబుడ్స్‌మెన్ గోరి, ఏవిఓ గౌతమి, ఎపిఓలు పయిడిమర్రి శిరీష, కళావతి, ఉపాధి హామీ సిబ్బంది పురుషోత్తం, రాజేశ్వరి, రేణుక, అండాలు, పంచాయతీ కార్యదర్శులు, సోషల్ అడిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

క్రీడాకారులను ప్రోత్సహించాలని వార్డు సభ్యుడు పలుగుల రజిని కుమార్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గ్రామానికి చెందిన మెరుగు అశోక్ కుమారుడు ఉన్ని కృష్ణ ఇటీవల జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనారు. పై క్రీడలకు వెళ్లడానికి ప్రోత్సాహించాలని అన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, పలుగుల జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి

## ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**గుండాల, ప్రభాతవార్త :**



గ్రామాల అభివృద్ధి మంజూరు అయ్యే సంక్షేమ అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని మాసానిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బడుగు, బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పనులను మంజూరు చేస్తుందన్నారు. మసాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మాసంపల్లి ఎమ్మెల్యేను స్థానిక నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నూతల విమల వెంకటేశ్వర్లు, రావుల హరితదేవి, ద్యాపకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండూరు విశాలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు యాదగిరిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, సర్పంచ్, ఎంపీటీసీలు ఏలూరు రామ్‌రెడ్డి, కెమిడి అనిల్, రవికుమార్, కోర్న నరేష్, నాయకులు కుమ్మరికుంట్ల రాజరత్నం, తుమ్మ డేన్నిస్‌రెడ్డి, కెమిడి కృష్ణవేణి, సోమన్న, పాలడుగు ఐలయ్య, బత్తిని స్వామి, బంగి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండల సర్పంచ్‌లకు సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలోని 23 గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు సోమవారం ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎంపీపీ గోపగాన్ని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ఐదు సంవత్సరాల కాలంలో సర్పంచుల సేవ అభివృద్ధి పనులపై పలువురు మాట్లాడుతూ.. వారిని కొనియాడారు. అనంతరం ప్రత్యేక మెమొంటో శాలువా పూలదండతో సర్పంచ్‌లను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశరావు, జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్, ఎంపీఓ దినకర్, వైస్ ఎంపీపీ కాయితి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, పంచాయతీరాజ్ ఏఈ, మండల పరిషత్ ఉద్యోగులు సిబ్బంది, వివిధ గ్రామాల పెద్దలు, నాయకులు ఈ కార్యక్రమలో పాల్గొని సర్పంచ్‌లను సత్కరించారు. అనంతరం జిల్లా ఉత్తమ అవార్డు గ్రహిత ఎంపీడీఓ జ్ఞానప్రకాశరావును సత్కరించి ప్రశంసించారు.

# ఎదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది

**తుంగతుర్తి, జనవరి 29:**



పేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని భువనగిరి పార్లమెంటు యువజన నాయకులు చల్లా తేజ అన్నారు. సోమవారం రావులపల్లి, మానాపురం గ్రామాల్లో క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేసి, ఇటీవల గ్యాస్ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని, పార్లమెంటు ఎన్నికల్లో బరిలో ఉంటానని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రావులపల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులకు, యువతకు క్రికెట్ కిట్టును పంపిణీ చేసి, ఇటీవల మృతి చెందిన మల్లయ్య కుటుంబానికి రూ.5వేలు ఏనకుంటతండాలో అమ్మ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్ట్ జిల్లా నాయకులు పసుల అశోక్, ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తోడుసు లింగ యాదవ్, న్నబోయిన సుధాకర్, బానోతు మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలని ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, కోశాధికార పోతుగంటి కాశీలు అన్నారు. సోమవారం మిర్యాలగూడ శాంతినికేతన్ డిగ్రీకళాశాలో జరిగిన ఎఐఎఫ్డిఎస్ జిల్లా జనరల్‌బాడి సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టళ్లు, ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సమస్యల వలయంగా మిగిలిపోయాయన్నారు. అద్దె భవనాల్లో అరకొర వసతుల నడుమ సాగుతున్న వాటిని గుర్తించి సొంత భవనాలు నిర్మించాలని కోరారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, జిల్లా కమిటి సభ్యులు కిరణ్, శంకర్, సుజంధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చనున్న మంత్రి ఉత్తమ్

## - ఆదర్శ మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణానికి రూ.74.80 కోట్లు మంజూరు
## - పూర్తి కానున్న 2వేల 160 ఇందిరమ్మ ఇండ్లు





హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని ఫణిగిరిగట్టు వద్ద నిర్మించి అసంపూర్తిగా ఉన్న ఆదర్శ మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు పౌరసరఫరాలు, నీటిపారు దలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.74.80 కోట్లు నిధులు మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్న సమయంలో ఫణిగిరి గట్టు వద్ద పేదలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు దే వాదాయ భూమి 77.31 కుంటల భూమిని కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ చోట 135 బ్లాక్‌లుగా నాడు 2వేల 160 ఆదర్శ మోడల్ కాలనీ ఇండ్లు 80శాతం పూర్తయిన తర్వాత తిరిగి రూ.30కోట్లు మంజూరు చేయగా నిధులు విడుదల సమయంలో ఎన్నికలు వచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది. దాదాపు 10సంవత్సరాలు అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ప్రభుత్వం ఎలాంటి నిధులు విడుదల చేయకుండా పనులు నిలిచిపోవడంతో ఈ ఇండ్ల నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం అలాగే మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణం పూర్తిగావించడానికి ప్రత్యేక చొరవతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో మంజూరు చేసిన రూ.30కోట్లతో పాటు రూ.44.80 కోట్లు మంజూరు చేసి మొత్తంగా రూ.74.80 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేయించారు. కొన్ని నెలల్లోనే నిలిచిపోయిన పనులు పూర్తయి మొత్తం 2వేల 160 ఇందిరమ్మ ఇండ్లు పేదలకోసం పూర్తి చేసి వారి సొంతింటి కల నెరవేర్చనున్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. నిలిచిపోయిన ఇండ్లకు నిధులు మంజూరు చేసిన మంత్రి ఉ పేద ప్రజలు జేజేలు పలికి కృతజ్ఞతలు పలికారు.నిధులు మంజూరుపట్ల హర్షం ....ఎడ్ల విజయ్, మలిదశ ఉద్యమకారుడుమోడల్ ఆదర్శ కాలనీలో పేదల ఇండ్ల నిర్మాణం పూర్తిగావించడానికి రూ.74.80 కోట్లు విడుదల చేసి పేదల పక్షపాతిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారు. పేదలకు ఇండ్లు లేక అల్లాడుతున్నారని ఈ నిధులతో అసంపూర్తిగా ఉన్న ఇండ్లు పూర్తి చేయించి అర్హులైన పేదలకు అందించాలని కోరుకుంటున్నాము. నిధులు విడుదల చేసిన మంత్రి ఉత్తమ్‌కు నియోజకవర్గ పేదల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: చల్లా తేజ

నాగారం ప్రభాతవార్త:

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పసునూరులోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకకు వార్షిక పరీక్షలకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, క్రికెట్ కిట్టులను అందజేశారు. అదేవిధంగా పసునూరు, శాంతినగర్ గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించి ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆయన అన్నారు. అనంతరం శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ షేక్ కరీమ్(80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్



వలి, యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ బాషా, నూతనకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేష్, పసునూరు జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాంబాబు, కాంగ్రెస్ సేవాదళన యంగ్ బ్రిగెడు అధ్యక్షులు, పొదిల హనుమంతు, షేక్ జాన్, మల్లెపాక ప్రవీణ్, హుస్సేన్ సైదులు, షేక్ ఖమల్ పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

గుండాల, ప్రభాతవార్త :



మండలంలోని సీతారాంపురం గ్రామంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి, ప్రముఖ జర్నలిస్టు మలిపెద్ది ప్రభాకర్‌రెడ్డిల కుటుంబాన్ని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో పాటు వివిధ పార్టీల నేతలు పరామర్శించారు. సోమవారం తెల్లవారుజామున ఆయన తండ్రి రాజిరెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి, పీఆర్‌వో బోరెడ్డి అయోధ్యరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, అఖిలపక్ష నేతలు తాండ్ర అమరావతి శోభన్, కొల్కొండ లక్ష్మీరాములు, ఎండీ ఖలీల్ ధ్యాపకృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, రావుల హరితదేవి, ప్రముఖ న్యాయవాది ఎం.ఏ రహీం, కోల్కొండ యాదగిరి, దొంతి నరసింహారెడ్డి, దుంపల శ్రీనివాస్, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్, సుధాగాని రామచంద్రయ్య, పొడిసెట్టి వెంకన్న, కొడపల్లి భాస్కర్, గూడ మధుసూదన్, దంతూరి మల్లయ్య, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విఫ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ లావణ్య నారాయణ, కోఆప్షన్ సభ్యుడు రహమత్, ఏఎంసి డైరెక్టర్లు శ్రీశైలం, మోతీరాం, వెంకటేశం, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, బానోతు భాస్కర్ నాయక్, రాసాల ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ప్రపంచస్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించిన గమన్‌రెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 29 ప్రభాతవార్త

ప్రపంచస్థాయి కరాటే పోటీలకు నేరేడుచర్లకు చెందిన కొణతం గమన్‌రెడ్డి అర్హత సాధించారు. హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 28న జరిగిన 2వ అంతరాజతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2024లో కొణతం గమన్‌రెడ్డి అండర్ 20 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ప్రపంచస్థాయి పోటీలకుఅర్హత సాధించారు. గమన్‌రెడ్డి అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని స్కాలర్స్ అకాడమీలో 3వతరగతి విద్యనభ్యసిస్తున్నాడు. టౌన్‌షిప్‌లో ఉన్న కోచ్ సైకం సుబ్బారావు సీట్స్‌సంస్థలో శిక్షణ పొందుతున్నాడు. గతంలో జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పథకాలు సాధించాడు. ప్రస్తుతం ప్రపంచస్థాయి పోటీలకు సన్నద్ధం అవుతున్నారు. గమన్‌రెడ్డి నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి విజయలక్ష్మిల మనుమడు. ఈ అర్హత సాధించడంపట్ల తల్లిదండ్రులు ఉదయ్‌కుమార్‌రెడ్డి శోభన కుటుంబసభ్యులు, ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు, స్థానికులు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు రక్త పరీక్షలు

నేరేడుచర్లటౌన్ జనవరి 29 ప్రభాతవార్త

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్రీయ బాలస్వాస్త్య కార్యక్రమంలో భాగంగా సోమవారం 8, 9, 10 తరగతుల విద్యార్థినీవిద్యార్థులకు వైద్యాధికారి ఎస్‌కె.ఆరీఫ్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు చేశారు. తక్కువ రక్తశాతం ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి ఎస్‌కె.ఆరీఫ్ మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులకు రక్తవృద్ధిని పెంచే ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు, గుడ్డు, పాలు ఆహారంలో భాగంగా తప్పనిసరి తీసుకోవాలని అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఆర్.బి.ఎస్. కె ఫార్మసిస్ట్ వి.నాగరాజు, ఏఎన్ఎం రేణుక, వైద్యసహాయకులు జిఎం.నరసయ్య, ఆశాలు వి.గురవమ్మ, సునీత, ఉపాధ్యాయులు వై.నరసకుమారి, ఎం.సైదులు, పద్మావతి, రషీద్, ఆర్.శౌరి, కె.వెంకటేశ్వరరావు, ఎ.అన్నపూర్ణ, పిడి.రవి, కృష్ణప్రసాద్, కల్పన, కె.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసరావు, లాల్‌సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

నేరేడుచర్లటౌన్ జనవరి 29 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన చైర్మన్, సిఈవోలపై చర్య తీసుకోవాలని సోమవారం సహకార డైరెక్టర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వేరే ప్రాంత రైతుల పేరుమీద బిల్లులు తయారుచేసి ఐకెపి ధాన్యం అందినట్లుగా చేసి ఆ బిల్లులను చైర్మన్, అతని బంధువుల ఖాతాలలోకి మళ్లించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. లక్షా 20వేల బస్తాల ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ జరిగిందని సంఘ డైరెక్టర్లకు తెలియకుండా అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయంపై తాము గతంలో ఫిర్యాదు చేయగా ఫిర్యాదుకు వచ్చిన అధికారులను పక్కదోవపట్టించారని ఆరోపించారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో డైరెక్టర్లు రమణారెడ్డి, హేమలత, రంగారెడ్డి, ముత్తమ్మ, వెంకయ్య, సైదులు, శ్రీను, గంగరాజు పాల్గొన్నారు.

# ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా సోమవారం ఈఎల్‌టీఏ(ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) రాజాపేట మండలం శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్పెల్ విజర్డ్, డ్రామాలో మండల స్తాయి కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్‌లో మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనిన ప్రదర్శన అంశాలను ప్రదర్శించడం జరిగింది. స్పెల్ విజర్డ్ విభాగంలో ప్రథమ బహుమతి కొన్నె రిషిత జడ్పీహెచ్ఎస్ రాజాపేట, ద్వితీయ బహుమతి నల్ల శ్రావణి, జెడ్‌పిహెచ్ఎస్ బేగంపేట, అలాగే డ్రామా విభాగంలో ప్రథమ బహుమతి, జడ్పిహెచ్ఎస్ రాజాపేట, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ కుర్రాం పాఠశాలలకు చెందిన విద్యార్థులు అందుకోవడం జరిగింది. పై అంశాల్లో ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభ వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చొరవ తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులు డాక్టర్ వి.రాములు, సట్టు జయంత, కరుణ, కీసరి రమేష్, కరుణకుమారి, వరలక్ష్మి, మధు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో హరే రామ నామ సంకీర్తన



**రాజాపేట ప్రభాతవార్త:**
భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాల్ల శేఖర్, పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రాపోలు రాంచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, బెజుగం శేఖర్, కూనూరుబిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, బిర్రు శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు.

# శంభులింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త**



ఇటీవలి వెలుగులోకి వచ్చినా భక్తుల కొంగు బంగారంగా కొండపైన కొలువుదీరిన మండలంలోని చిన్ననారాయణపురం గ్రామ సమీపంలో కొలువైఉన్న అతి పురాతన ఆలయం ముద్ద శంభులింగేశ్వర స్వామి వారికి సోమవారం సందర్భంగా పంచామృతాభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని దర్శించి తరించిన భక్తులు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామంలో సోమవారం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.గ్రామంలో అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్న స్థానిక సర్పంచ్ రాజును ఘనంగా సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన కొమ్ము యాదయ్య

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త**
మండలంలోని అక్కెనపల్లి హైస్కూల్ విద్యార్థినులలో నైపుణ్యాలను పెంచేందుకు గాను సహకరించే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య సహకారంతో అందజేసిన కుట్టుమిషన్‌ను అందజేశారు.సోమవారం ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నడింపల్లి వెంకటేశ్వర్లుతో కలిసి కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులలో విద్యతో పాటు సాంకేతిక విద్య వైపు ఆసక్త చూపి ఉపాధి పొందే ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు.విద్యతో పాటు శారీరిక దారుఢ్యానికి, క్రీడలకు, ఉపాధి కొరకు సాంకేతిక విద్యను నేర్చుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ ,సబిత,క్రాఫ్ట్ టీచర్ మరియు ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.






# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుదేశించి మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకొని ఉన్నట్లు చెప్పారు. అంతకుముందు ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను సర్పంచి వస్పరి ధనలక్ష్మి విష్ణు, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు సినిమా డైరెక్టర్ల సంఘంలో రాజాపేట కళ్యాణ్ కాకర్లకు చోటు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేటకు చెందిన డైరెక్టర్ కళ్యాణ్ కాకర్లకు తెలుగు సినిమా డైరెక్టర్ల అసోసియేషన్‌లో చోటు దక్కింది. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే తెలుగు దర్శకుల సంఘం ఎన్నికల్లో సీనియర్ దర్శకులు సముద్ర ప్యానల్‌లో ఈసీ మెంబర్‌గా అవకాశం రావడం సంతోషకరమన్నారు. ఈ అవకాశంతో టీఎఫ్‌డిఏకి సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డైరెక్టర్ కళ్యాణ్ కాకల్ల చెప్పారు. రాజాపేట రైతుబిడ్డ కళ్యాణ్ కాకల్ల సినిమా రంగంలో డైరెక్టర్‌గా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ముందుకు వెళ్లడం రాజాపేటకే గర్వకారణం అని గ్రామస్తులు అన్ని పార్టీల నాయకులు, ప్రతినిధులు, జర్నలిస్టులు అన్నారు. తనకు నచ్చిన సినిమా రంగంలోని దర్శకవృత్తిని ఎంచుకొని ఎన్నో ఒడిదొడుకులను తట్టుకుంటూ నష్టమైన కష్టమైనా ముందకు సాగుతున్న దర్శకులు కళ్యాణ్ కాకర్ల తాను ఎంచుకున్న వృత్తిలో రాణించి మంచి ఫలితాలు పొందాలని ఆకాంక్షించారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**వలిగొండ ప్రభాతవార్త:**
మండలంలోని గొల్నేపల్లి గ్రామానికి చెందిన రాధారపు రమేష్(36) ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు అతని భార్య సౌందర్య, పోలీసులకు ఇచ్చిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నా భర్త రమేష్ గత కొంత కాలంగా మతిస్థిమితం లేకపోవడం, నేను గర్భవతిని కావడంతో మా తల్లిగారి ఊరికి వెళ్లినాను, మా మామ రాధారపు శేఖర్ నాకు ఫోన్ చేసి రమేష్ ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. నా భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదు అని తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ తెలిపారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకురాగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబాలను తన సానుభూతి సంతాపాన్ని తెలిపి ఓదార్చారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు.

# విఘ్నేశ్వర దేవాలయంలో ఘనంగా సంకటహర చతుర్ధి పూజలు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా సంకటహర చతుర్ధి పూజలు వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీవిఘ్నేశ్వరస్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిల్లంచర్ల ఆనంద్ గీత దంపతులు పీటలమీద కూర్చొని స్వామివారికి వేదపండితుల ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. అనంతరం పూజలల్లో పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటా



సూర్యప్రకాశరావు, మందపాటి సత్యనారాయణరాజు, అర చకులు శివశర్మ, ఆలయ అభి వృద్ధి కమిటిసభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్ధులు కష్టంతో కాకుండా.. ఇష్టంతో చదవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పోటు జయవాణిదేవి అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని మేళ్లచెరువు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇస్కాన్ సంస్థ ద్వారా పాఠశాలలోచదువుతున్న విద్యార్థులకు భగవద్గీత, నైపుణ్యము, భారతదేశ గొప్పతనం, విలువలు పెంపొందించుకునే పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, బి.శ్రీదేవి, జె.ప్రసాద్, ఎం.ప్రభాకర్‌రావు, ఎస్.విజయలక్ష్మి, పి.దీనారాణి, ఎం.ఎ.అస్మాముబిన్, పి.శైలజ, కె.శేషగిరి, ఆర్.అన్వేష్,



ఎ.వసంతరావు, డి.జనార్ధన్‌రెడ్డి, సిహెచ్.రవీందర్‌రెడ్డి, ఆర్.నాగేశ్వరరావు, వి.శ్రీకాంత్, కె.మురళి, శ్రీదేవి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన కొత్త ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*

నియోజకవరకేంద్రమైన హుజూర్‌నగర్‌లో జనాభా ప్రాతిపదికన కొత్త ఆధార్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని అలాగే ప్రస్తుతం ఉన్న ఆధార్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో పనిచేసేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ డిసిసి ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్‌అలీ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు, అలాగే ప్రజలకు కొత్త ఆధార్ నమోదుకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో ఏవో నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్‌అలీ మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలో ఆధార్ నమోదు కేంద్రాలు పూర్తిస్థాయిలో సక్రమంగా పనిచేయకపోవడం వలన పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆధార్ నమోదుకు, మార్పులు చేర్పుల కొరకు చిన్న పిల్లలు, విద్యార్థులు,వికలాంగు లు, వృద్ధులు, మహిళలు రోజుల తరబడి తమ పనులు మానుకొని ఆధార్ సెంటర్‌ల చుట్టూ తిరుగుతూ ఆర్ధికంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ బ్యాంకులలో, పోస్టాఫీస్‌లలో ఆధార్



నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం, ఉన్నవి పనిచేయకపోవడంతో ఏం చేయాలో తెలియక ప్రజలు నానా అవస్థలుపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే హుజూర్‌నగర్‌లో జనాభా ప్రాతిపదికన ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేసి నడిచే విధంగా చూసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మికసంఘాలు, వివిధ ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్ కిసాన్‌సంఘ్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 16న జరిగే భారతదేశవ్యాప్త సమ్మె, బంద్‌ను విజయవంతం చేయాలని టిఎన్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డునందు రైస్‌మిల్లు డ్రైవర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ.26వేలు ఇవ్వాలని, 4 లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ.600లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన వెంకన్న,కంకణాల రామయ్య, మామిడి వీరబాబు, రామారావు, జానీ, గణేష్, పిచ్చయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

## - సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి

*తిరుమలగిరి సాగర్, జనవరి 29, ప్రభాతవార్త:*

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం 3లో సామూహిక వేడుకల్లో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసనం, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో కళావతి, గ్రామ పెద్దలు శ్వేత, అరుణ, పద్మావతి, సీతారాములు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

# డ్రైవర్ శేఖర్ కుటుంబానికి ఆర్ధిక సహాయం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన లారీ డ్రైవర్ పాలపాటి శేఖర్ అనారోగ్యంతో మృతి చెందగా దశదిన కర్మ కార్య క్రమంకోసం 50 కేజీలబియాన్ని ఓపెన్ ఐస్‌సొసైటి సంస్థ ద్వారా సోమవారం వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సొసైటి సభ్యులు మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలోని సీతారాంనగర్‌లో ఉంటూ గత 15సంవత్సరాలుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో అకస్మికంగా మృతి చెందాడని తెలిపారు. ఈనెల 31న దశదినకర్మ ఉండటంతో మృతుడు శేఖర్ తల్లి నర్సమ్మ వికలాంగురాలుఅయి ఇబ్బంది పడుతుండటంతో ఈ సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఓపెన్ ఐస్‌సొసైటి సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్, కొడిమెల లక్ష్మణ్, సంపత్‌కుమార్, దగ్గుపాటి రమేష్ తదితరులుపాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న, ధర్మ భిక్షంగౌడ్‌ల విగ్రహ ఆవిష్కరణ కోసం భూమి పూజ

*కొండమల్లేపల్లి 29 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని చిన్న ఆడిశర్లపల్లి గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్‌ల విగ్రహావిష్కరణకు గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. అనంతరం జమిందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాలను త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను గుర్తు చేకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దస్రునాయక్, సర్పంచ్ శ్రీరాములు, కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, పిఏపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఈదయ్య గౌడ్, చందంపేట గౌడ సంఘం అధ్యక్షుడు బాలచందర్ గౌడ్, ఇమ్మడి అంజయ్య, వెంకన్న, వెంకటయ్య, చిన్న మారయ్య, శంకర్ గౌడ్, రమేష్, మల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, గణేష్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం

**కొండమల్లేపల్లి 29 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద, మధ్య తరగతి మున్నూరు కాపులను ఆదుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు సోమవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం దానికి నిధులు కేటాయించాలి. తద్వార మున్నూరు కాపుల అభ్యున్నతికి పాటుపడాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లా కేంద్రాలలో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థినీ విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం కోసం రెండెకరాల స్థలాన్ని కేటాయించి మూడు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి. జనాభా ప్రాతిపదికన మాకు అన్ని రంగాల్లో రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలి. కోకాపేటలో మున్నూరు కాపులకు గత ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి మరియు ఐదు కోట్ల రూపాయలు కేటాయించారు. కాని ఇప్పటి వరకు



నిధులు విడుదల కాలేదు. మంజూరైన 5 కోట్లతో పాటు మరో 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.




## తమ డిమాండ్లను నెరవేర్చాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు వినతి

**శాలిగౌరారం 29 ప్రభాతవార్త**



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు వారు స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఆర్‌పిఏ టిఎస్ జిల్లాఅధ్యక్షులు మొలుగూరి కృష్ణ, ఐఈఆర్‌పి జిల్లా బాధ్యులు చిత్తలూరి భిక్షం, పిటిఐ శేఖర్, కెజిబివి సిఆర్‌టి రేణుకాదేవి, పిఈటి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆంగ్ల నైపుణ్యాలను వెలికి తీయాలి

**త్రిపురారం,29జనవరి, ప్రభాతవార్త:**



కృత్యాధార బోధనతో విద్యార్థుల్లో దాగిఉన్న ఆంగ్ల నైపుణ్యాలను వెలికి తీయాలని మండల విద్యాధికారి ఎం.బాలాజి నాయక్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్ కాంపిటీషన్ మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ద్వారా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆంగ్ల నైపుణ్యాలను పెంపొందించేందుకు అసోసియేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఆంగ్ల అక్షరాల కూర్పుతోపాటు , ఆంగ్లంలోనే కథలు అల్లడం, సందర్భోచిత సన్నివేశాలను వర్ణించడం, తదితర కృత్యాలలో ప్రత్యేకత కనబరిచిన విద్యార్థులను పాఠశాల స్థాయిలో గుర్తించి మండల స్థాయిలో ఈ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన ఒకరిని జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ దుర్గారాణి, అసోసియేషన్ మండల కన్వీనర్ వీరబెల్లి శ్రీనివాస్, మల్లారెడ్డి, జాకీర్ హుస్సేన్, సీనయ్య, దశరథ, ఉన్నారు.

## విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి


**పెన్‌పహాడ్,29జనవరి, ప్రభాతవార్త:**



విద్యార్థులు ఇంగ్లీషు భాషపై మంచి పట్టు సాధించాలని ఎంఈవో నకిరెకంటి రవి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇఎల్‌టిఏ స్పెల్ విజార్డ్ నాటక పోటీలు మండల స్థాయిలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవడానికి, ఇంగ్లీషు భాషలో ప్రావీణ్యం సాధించడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో డ్రామా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ , స్పెల్లింగ్ పోటీలలో చీదెళ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం పొంది, జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో బిసి గురుకుల పాఠశాల సింగారెడ్డి పాలెం విద్యార్థులు ప్రథమ స్థానం పొంది, జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.కృష్ణప్రసాద్, ఈ.కరుణశ్రీ, షేక్ మహబూబ్ అలీ, మండల ఇతర ఉన్నత పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు పెట్టాలి

**శాలిగౌరారం 29 ప్రభాతవార్త**



ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు పెట్టాలని సమాచార హక్కు వికాస సమితి మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి సైదులు శాలిగౌరారం తహసీల్దార్ పాల్‌సింగ్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. సమాచార హక్కును జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కార్యాలయాల్లో బోర్డులు నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. కార్యాలయాల్లో పెట్టిన బోర్డుల్లో ఆర్‌టిఐ తాజా సమాచారం ఉండాలన్నారు. సమాచారంను తెలుగులో ప్రతి పౌరుడికి అర్థమయ్యేలా ఉండాలన్నారు.

## వర్మి కంపోస్టు వినియోగంతో భూసాంద్రత మెరుగు

**త్రిపురారం,29జనవరి, ప్రభాతవార్త:**

విచక్షణారహితంగా రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని ప్రదర్శించడంలో వర్మి కంపోస్టు వినియోగం ప్రధానమైనదని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ ఉప ప్రణాళిక కింద చేపట్టిన వానపాముల ఎరువుల తయారీ విధానంపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలో సేంద్రీయ ఎరువుల తయారీ, వానపాములతో ఎరువుల తయారీ వినియోగంపై ఈ శిక్షణ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, రాములమ్మ, రజిత, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం

**మోతె,29జనవరి, ప్రభాతవార్త:**



గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమి సికింద్రాబాద్‌కి చెందిన బిఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు , స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త పాల్గొపరిశీలించారు. ఈ ప్రక్రియలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి గ్రామ పటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ డయాగ్రామ్‌పై చార్ట్‌ను చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి, గ్రామంలో రైతుల వర్గీకరణ, జనాభా, బౌగోళిక ప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడపీడల నివారణకు ఆచరిస్తున్న విధానాల అంశాలపై చార్టులో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి వి.మౌనిక, లయోలా అకాడమి వ్యవసాయ విద్యార్థినిలు పి.నేహ బట్టు, ఎస్.నేహారెడినడ, ఆర్.హిమబిందు, కె.సుప్రియ, కె.మంజూష, టి.హర్షిత, ఎం.లాస్యప్రియ, రైతులు కట్టా వెంకట్‌రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, ఎస్ ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు సాలయ్య, ఉపేందర్‌రెడ్డి, గొల్లగోపుల నారాయణ, ఎ.సుధాకర్‌రెడ్డి, రామాంజనేయులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమప్ప దేవాలయం చైర్మన్ రాజీనామా

**నేరేడుచర్లటౌన్ జనవరి 29 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని చారిత్రక సోమప్ప దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం దేవాదాయశాఖ అధికారులకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. శ్రీనివాసరావు సోమప్ప దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్‌గా మూడు సంవత్సరాలుగా పనిచేశారు. మూడు శివరాత్రి ఉత్సవాలతోపాటు విశేష పర్వదినాలను అత్యంత ఘనంగా నిర్వహించి భక్తులు దేవాలయానికి అధిక సంఖ్యలో వచ్చే విధంగా కృషి చేశారు. అంతే గాకుండా సుమారు రూ.40లక్షలతో రెండు షెడ్ల నిర్మాణం, ఆలయ ఆవరణలో సిసి కెమెరాల ఏర్పాటుతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భక్తుల మన్ననలు పొందారు. తాను చైర్మన్‌గా చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించిన దాతలకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెన్‌పహాడ్ నూతన ఎస్ఐగా రవీందర్

**పెన్‌పహాడ్,29జనవరి, ప్రభాతవార్త:**



పెన్‌పహాడ్ నూతన ఎస్ఐగా పెరిక రవీందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆదివారం వెలువడిన ప్రభుత్వ ఉత్తరు ్వలమేరకు సూర్యాపేట టౌన్ ఎ ాలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ బదిలీలో భాగంగా పెన్‌పహాడ్ విచ్చేశాం ు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నర్సింగుల వెంకన్నగౌడ్ సూర్యాపేట సిసిఎస్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రవీందర్‌కు నాయకులు, అధికారులు , పత్రికా విలేకరులు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని కోరారు. ఇక్కడ విధులు నిర్వహించిన వెంకన్నగౌడ్‌కు ఆరు నెలలకే బదిలీ కావడం విశేషాన్ని సంతరించుకుంది.

# కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ ప్రవేశపెట్టలేదు

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టిన దాఖలాలు లేవని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులో గల సీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సింగిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా ఓడినా పార్టీని కాపాడుకోవడం ముఖ్యమన్నారు. గతంలో ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలో సాగు నీరు అందలేదు. కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సాగునీరు అందించారు. దేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు, రైతుబీమా, 24గంటలు ఇచ్చిన ఏకైక రాష్ట్రమన్నారు. కేసిఆర్ వచ్చాకే తెలంగాణ అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేక వచ్చిందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎందుకు వేశామని బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు అమలు చేసే దమ్ము ఉందా... కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే అంతర్గత పోరు మొదలైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపి సీటు బిఆర్ఎస్‌దే. బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఉద్యమకారులైన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. జిల్లా కమిటీలు పటిష్టం చేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్‌నగర్ జంక్షన్‌ట్రాఫిక్ సిగ్నల్స్‌ని పునరుద్ధరించాలి: స్థానికులు

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ సుబేదారిలోని గోకుల్‌నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కిలో మీటర్ మేరా వాహనాలు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకోవడం వల్ల ఉదయం పూల పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానికులు వెల్లడిస్తున్నారు. వెంటనే జిహెచ్ఎంసి, పోలీస్‌శాఖ సంయుక్తంగా గోకుల్ నగర్ జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్‌ని పునరుద్దరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కి పత్రికాముఖంగా తెలియజేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌వి చిల్లర మాటలు వెన్నకి తీసుకోవాలి

**-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల సమ్మయ్య గౌడ్**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:
మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకొని సాధించుకున్నామని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం సరికాదని, కాంగ్రెస్ నాయకులు హుందాతనాన్ని కోల్పోతున్నారని అన్నారు. ప్రజల తీర్పును మేము కట్టుబడి ఉన్నామని, కానీ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకులు చిల్లర మాటలు మాట్లాడడం సరికాదని, అలాంటివి మానుకోవాలని ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏండ్ల చరిత్ర ఉన్నప్పటికీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. రాబోయే ఎంపీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు శేషగిరి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, గోపాల్ పూర్ ఎంపీటీసీ యశోద రాజేశ్వరరావు, వినయ్ గౌడ్, అల్లకొండ రాజు, తక్కల్లపల్లి రావు, బత్తిని సారయ్య గౌడ్, అంబాల రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**-అభియోగాలు చేయడం కరెక్ట్ కాదు శ్వేత పత్రానికి రెడీ**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి**

ఉన్నది ఉన్నట్లు అంటే ఉలిక్కి పడడం ఎందుకు 9 ఏండ్లలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి చేయడంలో శూన్యం అని అన్నారు. అభివృద్ధి కోసం మాట్లాడడం తప్ప, మండలం ఎక్కడ అభివృద్ధి అయిందో బీఆర్ఎస్ నాయకులు



చెప్పాలని, భావుపేట్ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రానికి అప్పుల కుప్పగా మార్చిందని, మండలంలో అభివృద్ధి శూన్యమని, దళితులకు మూడు ఎకరాల భూమి, దళితబంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూంలు, ఉద్యోగ భృతి, ఫించన్, మొదలగునవి బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన వాగ్దానాలు చేసి 9 ఏండ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్ పార్టీపై ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేయొద్దని, పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అభివృద్ధిలో శ్వేత పత్రానికి రెడీ., ఈమారు రెడీనా అని ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి అన్నారు.

# సిఐటియు జాతీయ బహిరంగ సభకు సిద్ధం కావాలి ఏర్పాటు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



ఈనెల 31న జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుల్లా అశోక్ పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ వీణవంక రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో మాట్లాడుతూ.. జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ఫిబ్రవరి 1 నుండి మూడో తారీకు వరకు కాజీపేట్ ఫాతిమా నగర్ బాల వికాస కేంద్రంలో జరగబోయే జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాల నిర్వహిస్తారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి పుల్ల అశోక్‌తోపాటు మండల కన్వీనర్ వీణవంక రమేష్ చారి, కార్మికులు మల్లయ్య కుమార్, రమేష్, ఐలయ్య, రవి బోస్, ఎల్ల స్వామి, రాజేందర్, శ్రీను, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఫిబ్రవరి 4వ తేదిన హైదరాబాద్‌లోని హిమగిరి, గార్డెన్స్ ఎల్‌బినగర్, హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు అశ్వద్దామరెడ్డి ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్లు కోదండరామ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటిని ఎన్నుకొని కార్మికులపై పెరిగిన పనిభారాలు, పని ఒత్తిడికి పరిష్కార మార్గాలు, యూనియన్ల పునరుద్దరణ, కార్మికులకు రావలసిన 2017, 2021 పిఆర్‌సి, ప్రభుత్వం నుండి ఆర్టీసికి రావలసిన సిపిఎస్ డబ్బులు పీఎఫ్ డబ్బులు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు రావాల్సిన ఆర్థిక బకాయిలపై చర్చ, ఇటు ప్రభుత్వానికి ఇటు యాజమాన్యానికి అనుసంధనానంగా సమస్యల పరిష్కార మార్గాలు అన్వేషించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అశ్వద్దామరెడ్డి తెలియజేశారు. ఆర్టీసి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పక్క ఇల్లు మంజూరు చేసి ఇంటి నెంబర్లు, కరెంటు ఇవ్వాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసిల్దార్ బద్దు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించి ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. వేసుకున్న ఇళ్లకు ఇంటి ఏర్పాటు చేసుకున్న వారికి పక్కా ఇల్లు కట్టించి పట్టాలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసము చేసిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం రూ.5లక్షలతో పాటు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తూ పక్క ఇళ్లతో పాటు కరెంటు సాంక్షన్ చేపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములుతో పాటు జిల్లా కమిటీ సభ్యులు లోకిని స్వరూప, అంబాల స్వరూప, మండల కార్యదర్శి అరుణ, మమత, యాదగిరి శ్రీనివాస్, షణ్ముఖ, మొదలగు వ్యవసాయ సంఘం కార్మికులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం

ప్రభాతవార్త- బాలసముద్రం:



టిఎస్ఆర్‌టిసి వరంగల్-01 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. వివిధ రూట్లల్లో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలను, సలహాలను, సమస్యలను తెలియజేయాలని వారు కోరారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





**బీబీనగర్, జనవరి 29 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, మూసీ నది ప్రక్షాళన చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ముందుగా బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ బస్టాండ్‌ను ప్రారంభించారు. అనంతరం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కొండమడుగు గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనానికి, పశువైద్య ఉప కేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. మహదేవపూర్‌లోని ప్రాచీన వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, దేవాలయం ముందు ఉన్న రోడ్డును శివరాత్రిలోగా పూర్తి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత భవనానికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మూసీ ప్రక్షాళన చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అన్నారు. పోచంపల్లి, రుద్రవెల్లి బ్రిడ్జి పనులకు సంబంధించి 20 రోజుల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు పథకాలు అమలు పరిచడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, అలాగే ప్రతి గ్రామానికి వంద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరగుతందన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు అభివృద్ధి కార్యక్రమాల కింద రూ.120 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలోనే బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని ఉత్తమ ఆస్పత్రిగా నిలిచిపోతుందని, అందుకోసం ఎయిమ్స్‌లో రూ.1124 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తునా ్నమన్నారు. భువనగిరిలో రూ.200 కోట్లతో 10 ఎకరాల స్థలంలో మలీ ఓల స్పోర్ట్స్ కాంప్లెక ్స నిర్మించడం జరుగుతుందన్నారు. రూ.100 కోట్లతో భువనగిరి ఖిల్లా రోప్ వే పనుల కోసం డిపిఆర్ సిద్ధమైందన్నారు. టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండమడుగు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి దాత చక్రధరరావు రూ.60 లక్షలు ఇవ ్వడం పట్ల మంత్రి అభినందించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహదేవపూర్ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి పర్చి పునర్ వైభవం కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలు అమలు చేయడడం జరిగిందని, మిగతా వాటిని వంద రోజుల్లోపు అమలు చేస్తామన్నారు. జూలూరు, పోచంపల్లి, బొల్లెపల్లి, సంగెం, అనాజిపురం గ్రామాల బ్రిడ్జిలు, బీబీనగర్ మక్త అనంతారం, పోచంపల్లి, గోకారం రోడ్ల పనులను చేపడతామన్నారు. కొండమడగులో చండీశ్వర్ నగర్ దేవాలయ శాఖ సంస్థల్లో రిజిస్ట్రేషన్లకు అనుమతించే విషయాన్ని, ఇండస్ట్రీయల్ జోన్‌ను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని, బీబీనగర్, పోచంపల్లి, కొండమడుగు ప్రాంతాల్లో పరిశ్రమల కాలుష్య నియంత్రణ కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కస్తూరిబా స్కూల్, పాఠశాలల్లో వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డిసిపి రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు దేవరకొండ వేణుగోపాల్, గడ్డం బాల్‌రెడ్డి, కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచులు దండం అనిత ప్రభాకర్, రంగ కృష్ణవేణి గపోఆల్‌గౌడ్, కార్యదర్శి కేతావత్ అలివేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులున్నారు.







## మాటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభం

### -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**మోటకొండూర్ ప్రభాతవార్త:** మండలంలోని మాటూర్ గ్రామంలోని ప్రభుత్వ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ, గౌడ సంఘం భవనాలను సోమవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక సర్పంచ్ స్వప్న స్కైలాబ్ రెడ్డి, ఎంపీపీ పైల్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, జడ్‌పీటీసీ పల్లా వెంకట్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో మాట్లాడి పక్క భవనాలు మంజూరి చేయిస్తానని అన్నారు. ఆయన మాటూర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించినట్లు, త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మాటూర్‌ను దత్తత తీసుకొని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. మండలం ఏర్పాటులో తొందరపాటు నిర్ణయాల వల్ల కొన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మండల కేంద్రానికి దగ్గర ఉన్న గ్రామాలు ఇతర మండలాలలో ఉండడం, దూరంగా ఉన్న గ్రామాలు మోటకొండూరు మండలలో కలుపడం వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమైనట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, ఎంపీడీఓ వీరాస్వామి, ఎంపీఓ కిషన్, తహసిల్దార్ శాంతిలాల్, పంచాయతీ కార్యదిర్శ రీణి ఉజ్వల, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యం, రఘునాధరాజు, మాదార్ గౌడ్, కొంతం మోహన్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రేగు శ్రీనివాస్, జన్నే సిద్ధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని హుండీ ఆదాయం రూ.2,32,22,689





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయాన్ని దేవస్థాన అధికారులు సోమవారం లెక్కించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం 25 రోజులకు గాను రూ.2,32,22,689 సమకూరినట్లు వెల్లడించారు. వీటిలో మిశ్రమ బంగారు 230 గ్రాములు, మిశ్రమ వెండి 4.420 కేజీలు వచ్చాయని, అదేవిధంగా అమెరికా 593 డాలర్లు, యూఏఈ 65 ధీరామ్స్, ఆస్ట్రేలియా 65 డాలర్స్, కెనడా 220,సింగపూర్ 10, ఇంగ్లాండ్ 10, సౌదీ అరేబియా 122, యూరోప్ 15, ఓమన్ 400, మలేసియా 2, కత్తర్ 23, థాయిలాండ్ 100, న్యూజిల్యాండ్ 5, బెహరన్ 1/2, డెన్మార్క్, వియత్నాం 10,000 వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వెల్లడించారు.

## తమిళనాడు గవర్నర్ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్న మండల వాసి

### కోదాడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త



మండల పరిధిలోని యర్రవరం గ్రామానికి చెందిన ఎస్‌కె హాసన్ జానీ తమిళనాడులోని కరైగుడి అలగప్ప యూనివర్సిటీ నందు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఎఫెక్ట్ ఆఫ్ ఎరోబిక్ సర్క్యూట్ ట్రైనింగ్ అండ్ సస్పెన్షన్ ట్రైనింగ్ సెలెక్టెడ్ పర్ఫార్మెన్స్ పారామీటర్ ఆఫ్ ది సీనియర్ అథ్లెట్ అనే అంశం మీద ప్రొఫెసర్ వైరవ సుందరం పర్యవేక్షణలో పరిశోధన చేసి సోమవారం జరిగిన అలగప్ప యూనివర్సిటీ 34వ కాన్వకేషన్ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కాన్వకేషన్ కార్యక్రమంలో అతిధులుగా తమిళనాడు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ఎస్ రాజకన్నప్పన్ హాజరయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ హసన్ జానీ కుటుంబ సభ్యులు, మిత్రులు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, పోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. హసన్ జానీ గ్రామీణ పేదరికం కుటుంబం నుండి ఉన్నత విద్యనభ్యసించి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ పట్టా అందుకోవడం చాలా గర్వకారణం, అభినందనీయమని బంధువులు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.